265	గ్రామ కంఠం	కారం కన్నయ్య తండ్రి బోరయ్య	మెరక	3-10	373.48	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	తాడి-1
266	గ్రామ కంఠం	కారం సురేష్ తండ్రి లక్ష్మయ్య	మెరక	3-97	590.27	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	జామ-2
267	గ్రామ కంఠం	ఊకే సీతా రామయ్య తండ్రి మరయ్య	మెరక	3/100	600.92	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	మామిడి-1, జామ-2, ఎర్ర చందనం-1
268	గ్రామ కంఠం	గొంది కన్నమ్మ భర్త చిన్న రాములు	మెరక	3/99	486.29	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పశువుల పాక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	-----
269	గ్రామ కంఠం	మహమ్మద్ అఫ్జల్ పాషా తండ్రి షరీఫ్	మెరక	2-18	369.53	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఏసి షీట్ మరుగు దొడ్డి, సెప్టిక్ వెల్	తాడి-5, సీతాఫలం-1, జామ-1, మామిడి-1
270	గ్రామ కంఠం	ఊకే లక్ష్మయ్య తండ్రి మరయ్య	మెరక	2-79	754.84	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	మామిడి-1, చింత-2, తాడి-1, ఎర్ర చందనం-1
271	గ్రామ కంఠం	ఊకే ముత్యాల రావు తండ్రి కన్నయ్య	మెరక	2/17	242.19	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	తాడి-4, గనుగా-1, బత్తాయి-1
272	గ్రామ కంఠం	ఊకే పాప రావు తండ్రి కన్నయ్య	మెరక	2-76	783.94	తాటాకు ఇల్లు మట్టి గోడలు, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు వంట గది, పశువుల పాక, పందిరి	ఎర్ర చందనం-1, ఖర్జూరం, సీతాఫలం-3, వేప-3, మామిడి-1, జామ-2
273	గ్రామ కంఠం	కుంజ ఏసుబాబు తండ్రి జోగయ్య	మెరక	2/106	359.31	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పశువుల పాక, అటక	టేకు-2, సీతఫలం-3, తాడి-2, చింత-1
274	గ్రామ కంఠం	ఊకే రామయ్య తండ్రి మరయ్య	మెరక	2-32	646.13	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	సపోటా-1, మునగ-1, వేప-1, మామిడి-1, తాడి-1, సీతాఫలం-2, సుబాబుల్-3
275	గ్రామ కంఠం	మిరియాల సత్తి బాబు తండ్రి ముత్యాలు	మెరక	2-13	810.17	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, గోడలు, పశువుల పాక, పందిరి, ఏసిసి స్లాబ్ మరుగు దొడ్డి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	చింత-2, కొబ్బరి-1, మామిడి-2, టేకు-1
276	గ్రామ కంఠం	మిరియాల ధనమ్మ భర్త ముత్యాలు	మెరక	5-149	704.69	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	నెమలి చెట్టు-1, మామిడి-2
277	గ్రామ కంఠం	ఊకే రామయ్య తండ్రి మల్లయ్య	మెరక	2-32	522.99	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సిసి ఫ్లోరింగ్, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, పందిరి, ఫుడ్ గ్రైన స్టోరేజ్	సీతాఫలం-5, చింత-1, మామిడి-1, ఈత
278	గ్రామ కంఠం	పురేమ్ వెంకటేశ్వరులు తండ్రి కన్నయ్య	మెరక	2-12	721.19	తాటాకు ఇల్లు, ఇటుకల గోడ, సిసి ఫ్లోరింగ్, అటక, పందిరి, ఏసి షీట్ మరుగు దొడ్డి	మామిడి-2, ఎర్ర చందనం-1, చింత-1, వేప-1
279	గ్రామ కంఠం	పొట్లబత్తుల తేజస్విని భర్త కృష్ణార్జున రావు	మెరక	5-155	382.12	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఇటుకల గోడ, సిఎం ఇటుకల గోడ, అటక	జామ-1, నారింజ-1
280	గ్రామ కంఠం	కారం ముత్యాలు తండ్రి నాగులు	మెరక	2-89	584.28	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పశువుల పాక, అటక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	తాడి-60, మామిడి-6, కొబ్బరి-1, జీడి మామిడి-1, నిమ్మ-1
281	గ్రామ కంఠం	పాలిన శ్రీదేవి భర్త వెంకట రమణ రావు	మెరక	1/1	429.48	పశువుల పాక, తాటాకు గోడ, అటక	-----
282	గ్రామ కంఠం	పురేమ్ నరసింహ తండ్రి లక్ష్మయ్య	మెరక	---	109.79	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	మామిడి-1, నేరెడు-2
283	గ్రామ కంఠం	సరిరికంటి వెంకయ్యమ్మ భర్త కుమార స్వామి	మెరక	---	116.25	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	వేప-1, జామ-1, మామిడి-1
284	గ్రామ కంఠం	పైడ కన్నమ్మ భర్త ముత్యాలు	మెరక	---	110.12	తాటాకు ఇల్లు, అటక	మామిడి-1, వేప-1, జామ-1
285	గ్రామ కంఠం	సయ్యద్ జబ్బార్ తండ్రి సలామ్	మెరక	---	664.78	ఏసి షీట్, గోడ, తాటాకు ఇల్లు, అటక, పందిరి	-----
286	గ్రామ కంఠం	కోమల్లా సత్యనారాయణ తండ్రి వెంకటప్పయ్య	మెరక	---	297.09	తాటాకు ఇల్లు, అటక	-----
287	గ్రామ కంఠం	మిరియాల సీతారామయ్య తండ్రి రామయ్య	మెరక	---	143.16	తాటాకు ఇల్లు, అటక	-----
288	గ్రామ కంఠం	మిరియాల లక్ష్మీ భర్త మంగ రాజు	మెరక	2-33	180.84	తాటాకు ఇల్లు, అటక	జామ-1
289	గ్రామ కంఠం	గొంది విజయబాబు తండ్రి నాగులు	మెరక	2-77	255.11	తాటాకు ఇల్లు, అటక పశువుల పాక, అటక	-----
290	గ్రామ కంఠం	గండికట శ్రీను తండ్రి ఏడు కొండలు	మెరక	2-83	106.13	ఏసి షీట్ హౌస్, గోడ, అటక, ఎక్స్టెర్నల్ ఫ్లోరింగ్	తాడి-1

కాబోయే అమ్మకు అండగా



రాష్ట్రంలో గర్భిణులకు ఇంటి వద్దే అన్ని సేవలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- గర్భం దాల్చినప్పటి నుంచి కాన్పు అయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ
- రక్తహీనత ఉన్న వారికి పోషకాహారం, మందులు పంపిణీ
- డిసెంబర్ నెలలో 3.46 లక్షల గర్భిణులకు రక్తహీనత పరీక్షలు
- 19 ఏళ్ల లోపు బాలికలకూ రక్తహీనత పరీక్షలు
- రక్తహీనత ఉన్న బాలికలకు మందులు, పోషకాహారం
- రక్తహీనతపై గ్రామ సమావేశాల్లో అవగాహన కార్యక్రమాలు

కాకినాడ పాత బస్టాండు ప్రాంతానికి చెందిన ఎం.నూకరత్నం ఎనిమిదో నెల గర్భిణి. భర్త కూలి. రోజూ పనికెళ్తేగాని పూట గడవని పరిస్థితి. ఐదేళ్ల క్రితం ఆమె అక్క గర్భవతిగా ఉన్నప్పుడు వైద్యానికి, పరీక్షలకు, మందులకు అయిన ఖర్చు చూసి భయపడేది. ఇంత ఖర్చు ఎక్కడ భరిస్తామని ఆందోళన చెందేది. ఏడు నెలల క్రితం గర్భం దాల్చినప్పటి నుంచి ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు చూసి చాలా సంతోషపడుతోంది. ఇప్పుడు ఖర్చు గురించిన భయమేలేదు. 'ప్రతి నెలా స్కానింగ్‌తో సహా అన్ని పరీక్షలు పూర్తి ఉచితంగా చేస్తున్నారు. ప్రభుత్వ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి అన్ని సేవలూ అందిస్తున్నారు. రక్త హీనత ఉందని పరీక్షల్లో గుర్తించి, ఐరన్ మాత్రలు ఇస్తున్నారు. పోషకాహారాన్ని సైతం అందిస్తున్నారు. మాకు చాలా సంతోషంగా ఉంది' అని నూకరత్నం చెప్పింది.

-సాక్షి, అమరావతి

రాష్ట్రంలో గర్భిణులకు అందుతున్న ప్రభుత్వ సేవలకు ఇదో మచ్చు తునక. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్ద పీట వేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం గర్భిణులు, బాలికల ఆరోగ్యానికి మరింత ప్రాధాన్యతనిస్తోంది. గ్రామ, వార్డు సచివాలయాల కేంద్రంగా సూక్ష్మస్థాయిలో గర్భిణులకు అన్ని సేవలూ అందిస్తోంది. గర్భిణులు, మహిళలు, పిల్లల్లో రక్తహీనత నివారణ ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు నడుం కట్టింది. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యే వరకు వైద్యులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల ద్వారా ప్రతి నెలా గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు, రక్తహీనత పరీక్షలను చేయిస్తోంది. రక్తహీనత స్థాయి ఆధారంగా గర్భిణులను మూడు కేటగిరీలుగా వర్గీకరించి, అందుకనుగుణంగా అదనపు పౌష్టికాహారంతో పాటు మందులను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నారు. తీవ్రమైన రక్తహీనత, మోస్తరు కేసులకు ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు ఇవ్వడంతోపాటు అవసరమైన కేసులకు రక్తమార్పిడిని కూడా చేపడుతున్నారు. ఐఎఫ్ఏ మాత్రలను ఐసీడీఎస్ సరఫరా చేస్తుంది. గత డిసెంబర్ నెలలో ఏకంగా రాష్ట్రంలో 3,46,167 మంది గర్భిణులకు రక్తహీనత పరీక్షలు చేశారు. ప్రతి గురువారం కలెక్టర్లతో జరిగే వీడియో సమావేశాల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంపై సమీక్షిస్తున్నారు.

పిల్లలకు రక్తహీనత పరీక్షలు..

పిల్లల్లో ముఖ్యంగా స్కూళ్లకు వెళ్లే బాలికల్లో రక్తహీనత పరీక్షలను ప్రభుత్వం చేయిస్తోంది. ఈ నెల 25వ తేదీ వరకు 10 – 19 ఏళ్ల వయసులోని 10.61 లక్షల మంది బాలికలకు రక్త పరీక్షలు చేశారు. రక్తహీనత స్థాయి ఆధారంగా వారికి మందులు, అదనపు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. నెల తర్వాత రక్తహీనత నుంచి ఎంత మంది బాలికలు బయటపడుతున్నారో వివరాలు సేకరిస్తారు. ప్రతి నెలా ఈ పరీక్షలు చేసి, మందులు, పౌష్టికాహారం అందివ్వడం ద్వారా రక్తహీనత లేని రాష్ట్రంగా చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. రక్తహీనత గల 5 ఏళ్ల నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు ఉపాధ్యాయుల ద్వారా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను సరఫరా చేస్తున్నారు. రక్తహీనత, సంబంధిత సమస్యలు, పౌష్టికాహారంపై గ్రామ సమావేశాల్లో ప్రభుత్వం ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల ద్వారా అవగాహన కల్పిస్తోంది.



ఇంట్లోనే వైద్య పరీక్షలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్

డిసెంబర్ నెలలో గర్భిణులకు రక్తహీనత పరీక్షలు ఇలా

మొత్తం 3,46,167 గర్భిణులకు రక్తహీనత పరీక్షలు	ఇందులో కేవలం 42 మంది గర్భిణులకు తీవ్ర రక్తహీనత	1,17,047 మందికి తేలికపాటి రక్తహీనత, 10,548 మందికి మోస్తరు రక్తహీనత ఉన్నట్లు గుర్తింపు	రక్తహీతన ఉన్న మొత్తం 1,27,637 మంది గర్భిణులకు అదనపు పౌష్టికాహారం, మందులు సరఫరా

జనవరి నెలలో 10 నుంచి 19 ఏళ్ల బాలికలకు రక్తహీనత పరీక్షలు ఇలా

జనవరి 25వ తేదీ వరకు 10,61,876 బాలికలకు రక్తహీనత పరీక్షలు	ఇందులో 3,44,690 మందికి తేలికపాటి రక్తహీనత	4,18,378 మంది పిల్లలకు మోస్తరు రక్తహీనత	2,938 మందికి తీవ్ర రక్తహీనత	మొత్తం 7,66,066 పిల్లలకు అదనపు పౌష్టికాహారం, మందులు సరఫరా

ఇంటి దగ్గరే పరీక్షలు చేస్తున్నారు



నేను ఇప్పుడు రెండో కాన్పులో ఆరు నెలల గర్భిణిని. నెల నెలా ఆసుపత్రికి పోవాలంటే ఆవులదట్ల ఆసుపత్రికి లేదా రాయదుర్గం వెళ్లాలి. సీఎం జగనన్న మా లాంటి వాళ్ల బాధలు తెలుసుకుని ఇంటి వద్దకే డాక్టర్లను పంపి పరీక్షలు చేయిస్తున్నారు. మా ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్నారు. సీఎం జగనన్నకు, డాక్టర్లకు చేతులెత్తి మొక్కుతున్నాము.

– కె. మహాలక్ష్మి, ఆవులదట్ల, రాయదుర్గం మండలం, అనంతపురం జిల్లా

అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యతల స్వీకారం

సాక్షి, అమరావతి: సీనియర్ ఐఏఎస్ అధికారి అనిల్ కుమార్ సింఘాల్ గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. 1993 బ్యాచ్‌కు చెందిన సింఘాల్ ఇప్పటి వరకు దేవదాయ శాఖ ముఖ్యకార్యదర్శిగా విధులు నిర్వహించారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను సింఘాల్ మర్యాద పూర్వకంగా కలిశారు. సింఘాల్ కేంద్రంలో అత్యంత కీలకమైన డీఓపీటీ డైరెక్టర్‌గా వ్యవ హరించారు. ఏపీ భవన్ ప్రత్యేక కమిషనర్‌గా పనిచేశారు. కీలకమైన కరోనా సమయంలో వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలు అందించి రాష్ట్ర ప్రజల మన్ననలు అందుకున్నారు. టీటీడీ ఈవోగా పలు సంస్కరణలను చేపట్టారు. విశాఖపట్నం, తూర్పు గోదావరి, మెదక్ కలెక్టర్‌గానూ, చిత్తూరు, గుంటూరు సంయుక్త కలెక్టర్‌గానూ పనిచేశారు. కేఆర్ పురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా, గద్వాల్ సబ్ కలెక్టర్‌గా ప్రజలకు సేవలందించారు. సర్వీసు తొలి రోజుల్లో నెల్లూరు, అనంతపురం ఉప కలెక్టర్‌గా వ్యవహరించారు.



గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సింఘాల్

291	గ్రామ కంఠం	కారం నారాయణ తండ్రి వెంకయ్య	మెరక	2-196	779.5	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకువంట గది, మట్టి గోడలు, పశువులపాక, అటక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్, ఎక్స్టెర్నల్ ఫ్లోరింగ్(టబ్)	చింత-6, జామ-1
292	గ్రామ కంఠం	కారం దొరయ్య తండ్రి లక్ష్మయ్య	మెరక	1/121	594.46	ఏసి షీట్ హౌస్, ఎక్స్టెర్నల్ ఫ్లోరింగ్, ఏసి షీట్ మరుగు దొడ్డి, తాటాకు వంట గది, మట్టి గోడలు, పశువుల పాక, అటక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్, ఎక్స్టెర్నల్ ఫ్లోరింగ్ (టబ్)	జామ-1
293	గ్రామ కంఠం	కుడియం వీరమ్మ భర్త వీరయ్య	మెరక	1/65	406.52	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	మామిడి-1
294	గ్రామ కంఠం	కుడియం లక్ష్మయ్య తండ్రి నారాయణ	మెరక	2-195	342.29	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, ఏసి షీట్ మరుగు దొడ్డి	మామిడి-1
295	గ్రామ కంఠం	కుడియం పెద లక్ష్మయ్య తండ్రి ముసలయ్య	మెరక	10/38	438.53	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు	గనుగా-1, జీడి మామిడి-4, నిమ్మ-1, జామ-1
296	గ్రామ కంఠం	పాయం రామయ్య తండ్రి రాజులు	మెరక	2/87	853.24	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పశువుల పాక, అటక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	జామ-4, మునగ-1, జల్లి-1, వేప-1, కొబ్బరి-2
297	గ్రామ కంఠం	కంటిపల్లి సత్యవతి భర్త ముత్యాలు	మెరక	2/3	398.8	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది	జామయిల్-1, వేప-1, మామిడి-1, అరటి-1, నిమ్మ-1
298	గ్రామ కంఠం	కుడియం నాగమ్మ భర్త రాముడు	మెరక	2-4	652.59	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, మట్టి గోడలు, గోడ, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	---
299	గ్రామ కంఠం	కారం మల్లేష్ తండ్రి కన్నయ్య	మెరక	2/9	742.47	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, గోడలు, పశువుల పాక, అటక, పందిరి, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	జామ-1, దానిమ్మ-1, మామిడి-1, నిమ్మ-1
300	గ్రామ కంఠం	కారం వెంకన్న బాబు తండ్రి కన్నయ్య	మెరక	2/6	274.48	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది	నిమ్మ-1, జామ-1, దానిమ్మ-1
301	గ్రామ కంఠం	కారటం జోగా రావు తండ్రి వీర స్వామి	మెరక	2/7	312.59	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	---
302	గ్రామ కంఠం	కారటం వీర స్వామి తండ్రి బజారు	మెరక	2/7	312.59	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక	జామ-1, టేకు-2
303	గ్రామ కంఠం	ఊకే వెంకటేష్ తండ్రి చిన్నయ్య	మెరక	2/9	786.61	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, తాటాకు వంట గది, పశువుల పాక ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	మామిడి-2, నిమ్మ-1
304	గ్రామ కంఠం	సున్నం పుష్ప భర్త పిచ్చయ్య	మెరక	---	469.85	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, అటక, పందిరి	----

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములోగాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగింపుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య**, I.A.S.,
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

'ఫోన్'తో ఆడుకోమంటున్నారు!

82 శాతం మందిలో మానసిక సమస్యలు

- సౌరాష్ట్ర యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి
- తమ పనికి అడ్డురాకుండా పిల్లలకు ఫోన్ అలవాటు చేసిన 54% మంది తల్లులు
- క్రీడల కంటే ఫోన్‌లో గేమ్స్ ఆడటానికే 93% పిల్లలు మొగ్గు

సాక్షి, అమరావతి: తల్లిదండ్రుల వల్లే పిల్లలు స్మార్ట్ ఫోన్‌లకు అడిక్ట్ అవుతున్నారని ఓ అధ్యయనంలో తేలింది. ఏడుస్తున్నప్పుడు బుజ్జగించడానికో, పని చేస్తున్నప్పుడు అడ్డొస్తున్నారనో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్‌ఫోన్ ఇస్తున్నారని.. వారేమో క్రమంగా వాటికి అలవాటుపడిపోయి.. బానిసలైపోతున్నారని గుజరాత్‌లోని సౌరాష్ట్ర యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో వెల్లడైంది. వర్సిటీ సైకాలజీ విభాగం స్మార్ట్ ఫోన్ల వాడకం, అనర్థాలపై ఇటీవల ఓ అధ్యయనం నిర్వహించింది. తాము పని చేసుకుంటున్నప్పుడు అడ్డురాకుండా ఉండాలని 54 శాతం మంది తల్లులు తమ పిల్లలకు ఫోన్లు ఇస్తున్నట్లు ఈ అధ్యయనంలో తేలింది. స్మార్ట్ ఫోన్ వినియోగానికి అలవాటుపడిన ఆ పిల్లలు.. క్రమంగా బానిసలుగా మారినట్టు గుర్తించారు. మరోవైపు 82 శాతం మంది పిల్లలు తల్లిదండ్రుల నుంచి ఫోన్‌ను డిమాండ్ చేస్తున్నట్టు వెల్లడైంది. 78 శాతం మంది అయితే ఫోన్ చూస్తూనే భోజనం తింటున్నారని తేలింది. ఒకవేళ ఫోన్ ఇవ్వకపోతే తినకుండా మొండికేస్తున్నట్లు గుర్తించింది.



అతిగా వాడకంతో పిల్లల్లో వచ్చే సమస్యలు

స్మార్ట్‌ఫోన్లను అతిగా ఉపయోగించడం వల్ల పిల్లలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని అధ్యయనం వెల్లడించింది. కోపం, ఆనందం వంటి భావోద్వేగాలను అదుపులో పెట్టుకోలేకపోవడం, ఏకాగ్రత కోల్పోవడం.. నిద్రలేమి, ఆహారం సరిగా తీసుకోకపోవడం, శారీరక బలహీనత, దృష్టి సంబంధిత అనారోగ్యాలు.. నరాలు దెబ్బతినడం.. చేతివేళ్ల కీళ్లు త్వరగా అరిగిపోవడం, వెన్నెముక సంబంధిత సమస్యలు, మెడ నొప్పులు. బాహ్య, వాస్తవిక ప్రపంచంపై విముఖత, ఒంటరితనానికి అలవాటుపడటం వంటి సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొంది.

నిద్రలోనూ ఫోన్ గోలే..

అతిగా స్మార్ట్‌ఫోన్‌కు బానిసలైన 64 శాతం మంది పిల్లలైతే నిద్రలో కూడా ఆన్‌లైన్ గేమ్స్, ఫోన్ గురించే కలవరిస్తున్నట్లు తేలింది. 73 శాతం మంది స్కూళ్లకు వెళ్లిన సమయంలో ఫోన్‌ను మిస్ అవుతున్నట్టు, స్క్రీన్ ప్రభావంతో 77 శాతం మందిలో సగటు నిద్ర వేళలు తగ్గిపోగా, 83 శాతం మంది కంటి చూపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని వెల్లడైంది. 67 శాతం మంది చూపు, 82 శాతం మంది మానసిక సమస్యలతో బాధపడుతున్నట్టు పసిగట్టారు. 93 శాతం మంది ఔట్‌డోర్ కంటే ఫోన్‌లో గేమ్స్ ఆడటానికి పిల్లలు మొగ్గు చూపుతున్నారని సైకాలజీ విభాగాధిపతి యోగేష్ చెప్పారు. తమ అధ్యయనంలో అసలు ఫోన్ స్క్రీన్ చూడనిదే అన్నం ముద్ద ముట్టకపోవడంతో పాటు, హోమ్ వర్క్ కూడా చేయని ఒక పిల్లాడిని చూసినట్లు ఆయన తెలిపారు. పిల్లవాడు ఆ స్థాయిలో ఫోన్‌కు బానిసవ్వడంతో తల్లిదండ్రులు ఇప్పుడు బాధపడుతున్నారని పేర్కొన్నారు.

తల్లిదండ్రుల్లో మార్పు ముఖ్యం

చిన్న పిల్లలు స్మార్ట్ ఫోన్‌లకు బానిసలవ్వడానికి తల్లిదండ్రులే కారణం. సాధారణంగా ఇంట్లో పెద్దలు ఏం చేస్తారో పిల్లలు కూడా వాటిని అనుసరిస్తారు. అందువల్ల పేరెంటింగ్‌లోనే మార్పులు రావాలి. చిన్న పిల్లలున్న తల్లిదండ్రులు సాధ్యమైనంత వరకు ఇంట్లో స్మార్ట్ ఫోన్ వినియోగం తగ్గించాలి. రాత్రి పూట బెడ్‌రూమ్‌కు బయటే ఫోన్‌లను వదిలేయాలి. అతి వినియోగంతో వచ్చే దుష్ప్రభావాలను వివరంగా వారికి తెలియజేయాలి. అవుట్ డోర్ గేమ్స్ వైపు వారి దృష్టిని మరల్చాలి. పుస్తకాల్లో కథలు చదివి వినిపించడం, నీతి కథలు చెప్పడం చేస్తుండాలి.

– డాక్టర్ ఇండ్ల విశాల్ రెడ్డి, చిన్నపిల్లల మానసిక వైద్యుడు, విజయవాడ

(1Vవ పేజీ తరువాయి...)

558	గ్రామ కంఠం	పెనుబల్లి వెంకటేష్ తండ్రి [illegible]	[illegible]	1-677	1208.160	[illegible]	----
559	గ్రామ కంఠం	[illegible]	[illegible]	3-93/1	2047.950	[illegible]	----
560	గ్రామ కంఠం	[illegible]	[illegible]	----	1666.150	[illegible]	----
561	గ్రామ కంఠం	[illegible]	[illegible]	----	[illegible]	[illegible]	----
562	గ్రామ కంఠం	[illegible]	[illegible]	----			----

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములోగాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూ భాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగింపుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య**, I.A.S.,
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. No.C1/239/2021 — **ఫారం నెం.VII** — Dt: 23-01-2023

(2013వ సంవత్సరం 30వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయసమ్మతమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలోని సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్‌రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

[illegible]

రూఢీ ప్రకటన

[illegible]

షెడ్యూల్

గ్రామం : [illegible] — మండలం : [illegible]

వరుస సంఖ్య	ఆర్.ఎస్.నెం.	రైతు పేరు తండ్రి/భర్త పేరు	భూమి రకము	డోర్ నెం	విస్తీర్ణం (Sq.m)	ఆస్తుల వివరములు	చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/1	399.080	[illegible]	[illegible]
2	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/3	390.808	[illegible]	[illegible]
3	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/1	391.2306	[illegible]	[illegible]
4	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/1	184.225	[illegible]	[illegible]
5	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/2	184.440	[illegible]	---
6	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/2/1	268.6848	[illegible]	[illegible]
7	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/149	217.971	[illegible]	[illegible]
8	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/112	227.888	[illegible]	[illegible]
9	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/112/1	227.888	[illegible]	---
10	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/106	220.231	[illegible]	[illegible]
11	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/1	220.231	[illegible]	[illegible]
12	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/31	131.859	[illegible]	[illegible]
13	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/27	217.971	[illegible]	---
14	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/5	217.971	[illegible]	---
15	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/21	89.559	[illegible]	---
16	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/22	318.771	[illegible]	[illegible]
17	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/25	253.600	[illegible]	---
18	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/24	75.348	[illegible]	[illegible]
19	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/29	322.920	[illegible]	[illegible]
20	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/30	322.920	[illegible]	---
21	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/31	172.221	[illegible]	[illegible]
22	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/35	266.408	[illegible]	[illegible]
23	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/15	178.590	[illegible]	[illegible]
24	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/24	163.613	[illegible]	[illegible]
25	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/33	1099.733	[illegible]	[illegible]
26	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/99	51.667	[illegible]	---
27	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/38	51.667	[illegible]	---
28	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/41	213.558	[illegible]	[illegible]
29	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	3/83	208.391	[illegible]	[illegible]
30	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/51	99.459	[illegible]	---
31	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/51/1	99.459	[illegible]	---
32	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/4	217.971	[illegible]	---
33	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/44	95.154	[illegible]	---
34	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/45	518.624	[illegible]	---
35	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/40	308.891	[illegible]	---
36	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	8/7	180.448	[illegible]	---
37	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/33	632.923	[illegible]	---
38	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/45	172.221	[illegible]	---
39	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/33	184.991	[illegible]	---
40	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	8/32	302.258	[illegible]	[illegible]
41	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/36	302.258	[illegible]	[illegible]
42	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/31	172.221	[illegible]	[illegible]
43	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/38	237.305	[illegible]	[illegible]
44	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	3/34	237.348	[illegible]	[illegible]
45	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/36	300.210	[illegible]	---
46	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/36	300.210	[illegible]	[illegible]
47	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/62	925.885	[illegible]	[illegible]
48	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	3/15/2	105.895	[illegible]	[illegible]
49	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/63	104.186	[illegible]	---
50	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	7/7	208.391	[illegible]	[illegible]
51	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/28	104.198	[illegible]	[illegible]
52	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/24	416.563	[illegible]	[illegible]
53	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/68	246.754	[illegible]	[illegible]
54	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	7/4	131.850	[illegible]	---
55	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/20	88.112	[illegible]	---
56	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/42	80.112	[illegible]	[illegible]
57	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/75	772.269	[illegible]	[illegible]
58	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/72	96.673	[illegible]	[illegible]
59	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/70	479.50	[illegible]	[illegible]
60	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/70	382.719	[illegible]	[illegible]
61	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/51	433.983	[illegible]	[illegible]
62	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	3/12/2	75.348	[illegible]	[illegible]
63	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/44	718.228	[illegible]	[illegible]
64	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/41	457.47	[illegible]	---
65	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/41	161.46	[illegible]	[illegible]
66	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/42	237.777	[illegible]	[illegible]
67	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/75	108.783	[illegible]	---
68	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/77	100.105	[illegible]	[illegible]
69	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/76	222.815	[illegible]	---
70	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	8/100	333.92	[illegible]	[illegible]
71	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/78	401.38	[illegible]	[illegible]
72	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/76	248.003	[illegible]	[illegible]
73	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/36	172.221	[illegible]	[illegible]
74	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/44	193.752	[illegible]	[illegible]
75	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/36	115.283	[illegible]	---
76	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/93	162.752	[illegible]	---
77	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/31	106.487	[illegible]	[illegible]
78	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	3/36	106.487	[illegible]	---
79	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/51/1	209.4396	[illegible]	[illegible]
80	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/54	738.142	[illegible]	[illegible]
81	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/55	217.871	[illegible]	[illegible]
82	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/90/2	336.832	[illegible]	---
83	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/90	268.100	[illegible]	---
84	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/55/2	330.161	[illegible]	[illegible]
85	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/84	172.221	[illegible]	---
86	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/52	604.184	[illegible]	[illegible]
87	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/53	387.504	[illegible]	[illegible]
88	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/36	385.978	[illegible]	[illegible]
89	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/22	692.121	[illegible]	[illegible]
90	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/77	387.50	[illegible]	[illegible]
91	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	3/13	180.835	[illegible]	[illegible]
92	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	3/117	682.22	[illegible]	[illegible]
93	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/33	184.885	[illegible]	[illegible]
94	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/47/1	886.901	[illegible]	---
95	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/29	111.845	[illegible]	[illegible]
96	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/110	388.918	[illegible]	[illegible]
97	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/107	256.183	[illegible]	[illegible]
98	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/29	1801.887	[illegible]	[illegible]
99	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/58/1, 1/58/2, 1/58/3, 1/58/4	1212.21	[illegible]	[illegible]
100	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/31/1, 2/5/3, 2/2	572.85	[illegible]	[illegible]
101	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/57, 1/57/1, 1/57/2	526.136	[illegible]	[illegible]
102	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	3/10/8	100.751	[illegible]	[illegible]
103	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/116	663.87	[illegible]	---
104	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/115	505.002	[illegible]	[illegible]
105	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/118	781.488	[illegible]	[illegible]
106	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/61	210.540	[illegible]	[illegible]
107	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/61	187.779	[illegible]	[illegible]
108	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/123	187.779	[illegible]	[illegible]
109	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/61	138.071	[illegible]	---
110	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/114	194.188	[illegible]	[illegible]
111	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/15/3	702.228	[illegible]	[illegible]
112	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/150	555.422	[illegible]	[illegible]
113	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/81	767.4787	[illegible]	[illegible]
114	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/36	221.544	[illegible]	[illegible]
115	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/54	753.58	[illegible]	[illegible]
116	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/22	548.984	[illegible]	[illegible]
117	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/33	227.765	[illegible]	[illegible]
118	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	3/7	168.72	[illegible]	[illegible]
119	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/7	743.262	[illegible]	[illegible]
120	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/38	508.284	AC షీట్	[illegible]
121	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/34	542.508	[illegible]	[illegible]
122	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/31/3	187.829	[illegible]	[illegible]
123	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/31/1	249.735	[illegible]	[illegible]
124	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/113	155.002	[illegible]	[illegible]
125	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/150	90.42	[illegible]	---
126	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/130	90.418	[illegible]	[illegible]
127	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/132	1022.47	[illegible]	[illegible]
128	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/131	433.17	[illegible]	[illegible]
129	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/156	43.056	[illegible]	---
130	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/134	387.71	[illegible]	[illegible]
131	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/35	342.72	[illegible]	[illegible]
132	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/71/1	180.64	[illegible]	---
133	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/67/1	172.22	[illegible]	[illegible]
134	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/143	424.53	[illegible]	[illegible]
135	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/71/1	516.67	[illegible]	---
136	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/144	71.04	[illegible]	[illegible]
137	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/116	71.04	[illegible]	[illegible]
138	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	7/2	185.41	[illegible]	---
139	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/135	131.88	[illegible]	---
140	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/147	504.63	[illegible]	[illegible]
141	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/107	107.59	[illegible]	---
142	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/1	462.42	[illegible]	[illegible]
143	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/3	413.34	[illegible]	[illegible]
144	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/4	217	[illegible]	[illegible]
145	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/12	564.35	[illegible]	[illegible]
146	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	6/111	227.703	[illegible]	[illegible]
147	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/141	1208.922	[illegible]	[illegible]
148	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/6	88.858	[illegible]	---
149	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/9	88.858	[illegible]	[illegible]
150	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	1/137	286.928	[illegible]	[illegible]
151	గ్రామ కంఠం	[illegible]	మెట్ట	2/23	374.048	[illegible]	---

(మిగతా IXవ పేజీలో...)

సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం । 5 । ఫిబ్రవరి । 2023



ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

నెల్లూరు జిల్లా కావలి మండలం గౌరవరం గ్రామానికి చెందిన విద్యార్థి తమిళనాడులో ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. -8లో



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.59,660
22 క్యారెట్ల ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,329
3 శాతం జీఎస్టీతో	రూ.5,489
నవర (8 గ్రా)	రూ.43,912

వాతావరణం

గరిష్టం/కనిష్టం
32.1 /22.9


జిల్లాలో ఆదివారం వాతావరణం పొడిగా ఉంటుంది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉన్నాయి. గాలిలో తేమ 58 శాతం ఉండడంతో చలి తీవ్రత ఉంటుంది.

సూర్యం శరణం గచ్ఛామి!

- ప్రతి నలుగురిలో ముగ్గురికి విటమిన్–డి లోపం
- ఎముకలు పెళుసుబారి విరిగిపోతున్న వైనం
- పెద్దలతోపాటు పిల్లలకూ సమస్యలు
- ఏసీ రూములు, నీడపట్టున జీవితాలతో అనారోగ్యం
- సూర్యరశ్మి తగిలితేనే శరీరానికి విటమిన్–డి అందేది

SUNDAY SPECIAL

ఆత్మకూరు మండలం నల్లపరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మస్తానమ్మకు సుమారు 60 ఏళ్లు ఉంటాయి. యాక్టివ్‌గా ఉండేది. అయితే కొంత కాలం క్రితం చిన్న బకెట్‌తో నీరు తీసుకువెళ్తుండగా కాలు స్లిప్ అయి మెల్లగా కిందకు ఒరిగిపోయి పైకి లేవలేకపోయింది. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు నెల్లూరులోని ఆస్పత్రికి తరలించారు. ఎక్స్‌రే తీయగా తొడభాగంలో పొడవైన ఎముక ముక్కలుగా విరిగిపోయి ఉంది. దీంతో డాక్టర్లు ఆమెకు ఆపరేషన్ చేసి రాడ్ వేశారు. ఇలా ఎందుకు జరిగిందని కుటుంబ సభ్యులు ప్రశ్నించగా ఆమెకు విటమిన్–డి, కాల్షియం లోపం ఉన్నాయని, అందుకే ఎముకలు పెళుసుబారి కాలు విరిగిందని డాక్టర్లు తెలిపారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. నిత్యం ఇలాంటి కేసులు జిల్లాలోని పలు ఆస్పత్రులకు వస్తున్నాయి.



సాక్షి, నెల్లూరు డెస్క్: ఆరోగ్యమే మహాభాగ్యం. సృష్టిలో ప్రతి జీవి ఆరోగ్యంగా ఉండేలా ప్రకృతి అన్ని వనరులు ప్రసాదించింది. కానీ మనిషి జీవనశైలి గాడి తప్పడంతో అనారోగ్యాలకు గురవుతున్నాడు. మన దేశ జనాభాలో ప్రతి నలుగురిలో ముగ్గురు విటమిన్–డి లోపంతో బాధపడుతున్నట్లు తాజాగా గురుగామ్‌కు చెందిన టాటా గ్రూప్ కంపెనీ 1ఎంజీ నిర్వహించిన సర్వేలో వెల్లడైనట్లు పేర్కొంది.

ప్రాముఖ్యత ఏమిటంటే..


మన దేహంలో బలమైన ఎముకలు, కండరాలు, దంతాలు ఏర్పడాలంటే విటమిన్–డి ఎంతో అవసరం. తగినంతగా ఈ పోషకం లేకపోతే చిన్నపిల్లల్లో ఎముకలు పటుత్వం కోల్పోయి వంకర్లు పోతాయి. పెద్దవాళ్లలో అయితే ఎముకలు గుల్లబారి ధృడత్వం పోతుంది. తర్వాత కీళ్ల నొప్పులతో మొదలై పలు ఇబ్బందులు ఏర్పడతాయి. ఫలితంగా ఏ చిన్న ప్రమాదం జరిగినా ఎముకలు విరిగి పోతుంటాయి. అందుకే ముందుగా మేల్కొని డాక్టర్‌ను సంప్రదించి సమస్య రాకుండా జాగ్రత్తపడాలి.

డి–విటమిన్ లోపిస్తే..

మన శరీరానికి విటమిన్–డి లోపిస్తే ఉదరంలోని పేగులు కాల్షియం, ఫాస్ఫరస్‌ను తగినంతగా సంగ్రహించలేవు. ఇది హైపోకాల్సిమియాకు దారితీస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. అంటే రక్తంలో కాల్షియం లెవెల్స్ తగ్గిపోవడం. ఫలితంగా కండరాలు బలహీనపడి.. పిక్కలు పట్టేయడం, మలబద్ధకం, నీరసం వంటి సమస్యలు వస్తాయి. తీవ్రత ఎక్కువైతే ఒక్కోసారి డిప్రెషన్‌కు గురికావచ్చు.

సమస్యకు కారణాలు


విటమిన్–డి లోపం నేటి కాలంలో చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఉంది. గతంలో సుమారు మూడు దశాబ్దాల క్రితం వరకు స్కూళ్లలో విద్యార్థులు ఉదయం కొంతసేపు ఎండలో నిలబడి ప్రతిజ్ఞ చేసేవారు. అంతేకాకుండా సాయంత్రం డ్రిల్ పిరియడ్ ఉండేది. ఆ సమయంలో పిల్లలందరూ గ్రౌండ్‌లో ఆటలాడేవారు. ఆ విధంగా వారికి అవసరమైన మేరకు డి విటమిన్ సూర్యరశ్మి ద్వారా అందేది. పెద్దలు కూడా ఎక్కువమంది ఎండలోనే కాయ కష్టం చేసేవారు కాబట్టి వారికి ఈ సమస్య ఎదురుకాలేదు. కాలక్రమంలో ప్రైవేట్ స్కూళ్లు ఎక్కువ కావడం, వాటిలో చేరే విద్యార్థులను నాలుగు గోడల మధ్య కుక్కి చదివించడమే కానీ గ్రౌండ్‌లో ఆటలాడించడం లేకుండా పోయింది. ధనికుల పిల్లలు ఇళ్లలో, స్కూళ్లలో కూడా ఏసీ గదుల్లోనే గడిపేస్తుండటంతో వారికి విటమిన్–డి లోపిస్తోంది.



అవగాహన లోపం

ఎండలో తిరిగితే నల్లబడిపోతామని, చర్మ ఛాయ తగ్గుతుందని భావిస్తూ చాలామంది ఇళ్లలోనే ఉండిపోతున్నారు. ఒకవేళ బయటకు రావాల్సి వచ్చినా పూర్తిగా దుస్తులతో శరీరాన్ని కప్పేస్తున్నారు. ఇలా చేయడంతో వారికి సూర్యరశ్మి తగలక విటమిన్–డి అందడం లేదు. శరీరానికి ఉదయం, సాయంత్రం వేళల్లో అయినా కొంత సమయం సూర్యరశ్మి తాకేలా చూసుకోవాలి.

విటమిన్–డి ఎలా అందుతుంది?



మన శరీరానికి రెండు మార్గాల ద్వారా విటమిన్–డి అందుతుంది. అందులో మొదటిది సూర్యరశ్మి నుంచి, రెండోది ఆహారంగా తీసుకోవడం ద్వారా వస్తుంది. ప్రతిరోజూ ఎండలో కొంత సమయం ఉంటే చాలు మనిషి శరీరానికి అవసరమైన డి–విటమిన్ సహజంగానే అందుతుంది. అలాగే చేపలు, గుడ్డులోని పచ్చసొన, పాలు, తృణధాన్యాలు తీసుకోవడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు.

ఇష్టానుసారంగా

విటమిన్ టాబ్లెట్స్ వాడొద్దు



ప్రస్తుతం మార్కెట్‌లో అనేక మంది డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇష్టానుసారంగా విటమిన్–డి, కాల్షియం, ఇ విటమిన్ వంటి మాత్రలు కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు. ఇది సరైనది కాదు. శరీరానికి తక్కువ మోతాదులో విటమిన్లు అవసరమవుతాయి. ప్రతి రోజూ డి–విటమిన్ ట్యాబ్లెట్ తీసుకుంటే ఆ కాంపోనెంట్ ఎక్కువై మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. శరీరానికి ఉపయోగపడదు. ఒక్కో దఫా అతిగా వినియోగించినందు వల్ల అర్థిమియా వచ్చి (గుండె చాలా వేగంగా కొట్టుకోవడం) గుండె ఆగిపోయే ప్రమాదం ఉంది. అందువల్ల డాక్టర్ల సలహా లేకుండా ఏ మాత్రలు వినియోగించకూడదు.

గ్రామీణులే మెరుగు

సాధారణంగా పట్టణాల్లో నీడపట్టున పని చేయడం, ఏసీ రూముల్లో ఉండటం, రాత్రిళ్లు మేలుకొని విధులు నిర్వర్తించే వారు, ఇలా ఎండతగలని వారికి విటమిన్–డి లోపం ఉంటోంది. ఎండలో కనీసం 4 గంటలు పని చేసే వారికి విటమిన్–డి ఎక్కువగా వస్తుంది. తద్వారా ఎముకలు బలంగా, ధృడంగా ఉంటాయి. అందువల్లనే గ్రామీణ ప్రాంతాల్లో ఎండలో పని చేసే వారికి డి విటమిన్ అంది వారు ధృడంగా ఉంటారని వైద్యులు చెబుతున్నారు.

పిల్లల్లోనూ సమస్య ఉంది



డి–విటమిన్ లోపం పెద్ద వారిలోనే కాకుండా పిల్లల్లోనూ ఉంది. 30 శాతం మంది పిల్లల్లో డి–విటమిన్ తక్కువ ఉన్నందువల్ల వారి శారీరక, మానసిక పెరుగుదల సరిగా ఉండడం లేదు. ఈ ప్రభావం చదువుపై పడుతోంది. చిన్నపిల్లల్లో రికెట్స్ వ్యాధికి గురవుతున్నారు. పెద్దల్లో 40 నుంచి 45 శాతం మందికి విటమిన్–డి లోపం ఉంటోంది. డి–విటమిన్ శరీరానికి అందాలంటే ఎండ వేడిమికి అలవాటు పడాలి. విటమిన్లు తగ్గితే శరీర జీవన ప్రక్రియలు సకాలంలో జరగాల్సిన తీరులో జరగవు. విటమిన్స్ లభించే పదార్థాలు, ఆకు కూరలు, కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలి.

డాక్టర్ మస్తాన్‌బాషా, అసోసియేట్ ప్రొఫెసర్, ఆర్థోపెడిక్ స్పెషలిస్టు, జీజీహెచ్

అతిగా ఉపయోగిస్తే అనర్థాలు



జీవన క్రియలు సక్రమంగా జరగాలంటే స్థూల పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాలు విటమిన్లు శరీరానికి అవసరం. ఇందులో డి–విటమిన్ శరీరంలో తక్కువగా ఉందంటే అనుబంధంగా కాల్షియం కూడా తగ్గిపోతుంది. ఇసుక–సిమెంట్ కలిస్తేనే గోడ బలంగా ఉన్నట్టు, డి విటమిన్, కాల్షియం సరిపడా ఉండాలి. ఇవి లోపిస్తే ఎముకలు గుల్లబారుతాయి. పెద్ద కారణం లేకుండానే ఎముకలు విరిగిపోతాయి. 40 ఏళ్లు వచ్చిన మహిళల్లో ముందస్తు మెనోపాజ్ దశ వల్ల కూడా విటమిన్స్ లోపం ఏర్పడి హార్మోన్స్ బ్యాలెన్స్ తగ్గి కాల్షియం తగ్గిపోతుంది. అప్పుడు డి విటమిన్ కూడా తగ్గుతుంది. మునగ ఆకు, మునగ కాయలు, రాగులు, పాలు, గుడ్డు, చేప, గుమ్మడి వంటి ఆహార పదార్థాలు తీసుకునే వారిలో విటమిన్ డి తగ్గదు.

డాక్టర్ రోజారమణి, అసోసియేట్ ప్రొఫెసర్, జనరల్ సర్జన్, జీజీహెచ్

న్యూస్‌రీల్

98.31 శాతం మందికి పింఛన్ల పంపిణీ



16వ డివిజన్ రాంజీనగర్‌లో కె.లలితమ్మకు నగదు అందజేస్తున్న వలంటీర్ షేక్ రేష్మా

నెల్లూరు (పొగతోట): వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లాలో 3,10,010 మంది లబ్ధిదారులకు నగదు పంపిణీ చేయాల్సి ఉండగా వలంటీర్లు 3,04,778 మందికి నగదు అందజేశారు. శనివారం నాటికి 98.31 శాతం మంది లబ్ధిదారులకు కానుక పంపిణీ చేశారు. ఆదివారంతో పింఛన్ల పంపిణీ పూర్తవుతోంది.

టీసీసీ మార్కుల జాబితా విడుదల

నెల్లూరు (టౌన్): టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు 2022 లోయర్, హయ్యర్ గ్రేడ్‌లకు సంబంధించి డ్రాయింగ్, హ్యాండ్ లూమ్, వీవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ పరీక్షల మార్కుల జాబితాలను విడుదల చేసినట్లు ఇన్‌చార్జి డీఈఓ గ్లోరికుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కుల జాబితాలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మార్కులు జాబితా పొందేందుకు అభ్యర్థులు వారి హాల్ టికెట్లతో స్థానిక పొదలకూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలోని పరీక్షల విభాగాన్ని సంప్రదించాలన్నారు.

భూ రీసర్వే పక్కాగా చేపట్టాలి

- డిప్యూటీ కమిషనర్ చెన్నూడు



శిక్షణలో మాట్లాడుతున్న అధికారులు

నెల్లూరు (పొగతోట): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా పక్కాగా పూర్తి చేయాలని కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చెన్నూడు అన్నారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో సచివాలయాల ఉద్యోగులకు భూ రీసర్వేపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మాట్లాడారు. శిక్షణ సమయంలో ఇచ్చిన సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. రీసర్వేలో ఏవైనా సమస్యలు వస్తే వెంటనే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అపరిజ్ఞానంతో సర్వే చేసి వివరాలు అప్‌లోడ్ చేయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. నిబంధనల ప్రకారం రీసర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, డీటీ అబ్దుల్‌ఖాదర్, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష

నెల్లూరు (టౌన్): నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,369 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరగనుంది. నెల్లూరులో 6, కావలి 5, ఆత్మకూరు 4, కందుకూరు 3 కలిపి మొత్తం 18 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. ప్రవేశ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను జిల్లా అధికారులు పూర్తి చేశారు.

11న జాతీయ లోక్‌అదాలత్



మాట్లాడుతున్న జిల్లా జడ్జి సి.యామిని

- కేసుల్లో రాజీపడడం ఉభయులకు శ్రేయస్కరం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

నెల్లూరు (లీగల్): జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడి కేసులు పరిష్కరించుకోవడం ఉభయులకు శ్రేయస్కరమని, అదే విజయంతో సమానమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.యామిని అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని తన చాంబర్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 11న జిల్లా వ్యాప్తంగా జరిగే జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జాతీయ లోక్ అదాలత్‌లో ఒకసారి పరిష్కరించబడిన కేసుకు హైకోర్టులో అప్పీల్ చేసే అవకాశం ఉండదన్నారు. కోర్టు ఖర్చులు కూడా తగ్గుతాయని, సంబంధిత కేసుల్లోని వ్యక్తులకు సత్వర న్యాయం అందుతుందని ఆమె వివరించారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాలు నెల్లూరునగరంతో పాటు కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, కోట కోర్టుల పరిధిలో జరుగుతాయన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, యాక్సిడెంట్, ఇన్సూరెన్స్ కేసులు, వివాహ సంబంధమైన కేసులు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు సంబంధిత కేసుల్లోని వ్యక్తులు పరిష్కరించుకుని సత్వర న్యాయం పొందాలని జిల్లా జడ్జి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కన్వీనర్, సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీనివాసులునాయక్ పాల్గొన్నారు.

అధికారులతో కేంద్ర ప్రభుత్వ కమిటీ సభ్యుల భేటీ

నెల్లూరు (అర్బన్): జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను పరిశీలించేందుకు కేంద్రం నియమించిన మానిటరింగ్ కమిటీ సభ్యులు బందారు శ్రీనివాసులు, కిరణ్ శనివారం సాయంత్రం కలెక్టరేట్ ఆవరణలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ కావలి, బోగోలు, ఉదయగిరి, మర్రిపాడు మండలాల్లోని 10 గ్రామాల్లో ఆదివారం నుంచి ఈ నెల 13వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును తనిఖీ చేస్తామన్నారు. ఈ మేరకు కేంద్రానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, జెడ్పీ సీఈఓ చిరంజీవి, డ్వామా పీడీ వెంకట్రావు, గృహనిర్మాణ శాఖ పీడీ వెంకటదాసు, జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ హనుమాన్ ప్రసాద్ తదితర పలువురు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను నిర్మూలిద్దాం



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

- కలెక్టర్ చక్రధర్‌బాబు
- జీజీహెచ్ డాక్టర్లు, మెడికోల భారీ ర్యాలీ

నెల్లూరు (అర్బన్): చాపకింద నీరులా రోజురోజుకు పెరుగుతున్న క్యాన్సర్‌ను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ మెడికల్ కళాశాల మెడిసిన్ విద్యార్థులు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డాక్టర్లు శనివారం దర్గామిట్టలోని పెద్దాస్పత్రి వద్దనుంచి కరంటాఫీసు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవన విధానంలో మార్పులు రావడం, తీసుకునే ఆహారం కలుషితం వల్ల క్యాన్సర్ రోగులు పెరుగుతున్నారన్నారు. ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా క్యాన్సర్‌కు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. నగరంలో క్యాన్సర్ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు, చికిత్సలు జరుగుతున్నాయన్నారు. రెడ్‌క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్‌లో ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా రూ.12 కోట్ల విలువైన అత్యాధునిక క్యాన్సర్ వైద్య పరికరాలను ప్రారంభించారన్నారు. ప్రభుత్వ పెద్దాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్ మాట్లాడుతూ 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒక్కసారైనా ముందస్తు స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవడం ద్వారా రాబోయే క్యాన్సర్‌ను గుర్తించి వైద్యం ద్వారా నయం చేసుకోవచ్చన్నారు. క్యాన్సర్ అంటే భయపడాల్సిన పనిలేదన్నారు. ప్రస్తుతం ఆధునిక పరీక్షలు, మందుల ద్వారా నియంత్రించగలుగుతున్నామన్నారు. పెద్దాస్పత్రిలో ఉచితంగా అందే క్యాన్సర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వందలాది మంది మెడికోలు, బ్యానర్లు, ప్లకార్డులతో నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్లు, మెడికోలు పాల్గొన్నారు.

11 మంది ఎస్‌ఐలకు స్థాన చలనం

నెల్లూరు (క్రైమ్): జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్న పదకొండు మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ సీహెచ్ విజయారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే తమ విధుల నుంచి రిలీవ్ అయి కేటాయించిన ప్రాంతాల్లో జాయిన్ కావాలని ఆదేశించారు. నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తూ పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు.

ఎస్‌ఐ పేరు	ప్రస్తుతం	బదిలీ అయిన స్టేషన్
ఎస్.ఆనంద్ భాస్కర్‌బాబు	విడవలూరు	దిశ
ఎం.ఆంజనేయులు	వీఆర్	విడవలూరు
పి.నాగశిరీష	వీఆర్(అటాచ్డ్ డీఎస్‌బీ)	దిశ
ఒ.శివసౌమ్య	దిశ	వీఆర్, నెల్లూరు
పి.నాగబాబు	వీఆర్	సైదాపురం
ఎం.ఉమాశంకర్	సైదాపురం	వీఆర్, నెల్లూరు
కె.లేఖాప్రియాంక	వీఆర్	కావలి ఒకటో పట్టణం
బి.మహేంద్ర	కావలి ఒకటో పట్టణం	కలువాయి
ఎన్.ప్రభాకర్	కలువాయి	వీఆర్, నెల్లూరు
కె.వేణుగోపాల్	వీఆర్	సంతపేట
ఎం.రాజకుమార్	వీఆర్	వేదాయపాళెం

సోమశిలలో 67.884 టీఎంసీలు

సోమశిల:జలాశయంలో శనివారానికి 67.884 టీఎంసీలు ఉన్నాయి. 1483 క్యూసెక్కుల వరద వస్తోంది. పెన్నార్ డెల్టాకు 3,920, ఉత్తరకాలువకు 730, దక్షణకాలువకు 320, కండలేరుకు 50 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నారు.

సీఎంఏ, క్యాట్ ఫలితాల్లో జెనెక్స్ ప్రతిభ


ప్రతిభ చూపిన విద్యార్థులతో కాలేజీ యాజమాన్యం

నెల్లూరు(టౌన్): సీఎంఏ, క్యాట్ ఫలితాల్లో జెనెక్స్ విజన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ఆ కళాశాల డైరెక్టర్లు వెంగళరెడ్డి, కొండలరావు తెలిపారు. నెల్లూరులోని హరనాథపురంలో ఉన్న ఆ కళాశాలలో శనివారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీఏ స్వీఎల్ చందన 190 మార్కులతో ఆలిండియా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిందన్నారు. 40 మందికి 175 మార్కులకు పైగా వచ్చాయని చెప్పారు. సీఏ ఫౌండేషన్‌లో సయ్యద్ యాసిర్ అహ్మద్ 292 మార్కులు, శివ 260, కౌశిక్ రెడ్డి 247, పూర్ణసాయి నాయక్ 234 మార్కులు తెచ్చుకున్నారన్నారు. సీఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో పూర్ణసాయి నాయక్ 328 మార్కులు సాధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై ప్రజలకు నమ్మకం లేదు

- మాజీ ఎంపీ చింతా మోహన్

నెల్లూరు(బారకాసు): 'చంద్రబాబు రాష్ట్రానికి చేసిందేమీ లేదు. ఆయనపై ప్రజలకు నమ్మకం లేదు.' అని మాజీ ఎంపీ చింతా మోహన్ తెలిపారు. శనివారం నెల్లూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రానికి ఏమి చేశావని చంద్రబాబును ప్రశ్నించారు. లోకేశ్ ఎందుకు పాద యాత్ర చేస్తున్నాడో అర్థం కావడం లేదన్నారు. దేశ ప్రజలంతా కాంగ్రెస్ పాలన రావాలని ఎదురు చూస్తున్నారని చెప్పారు.

టీడీపీ నేత కోటంరెడ్డి ఓవర్ యాక్షన్

- 'వచ్చేది మా ప్రభుత్వం.. ఏ ఒక్కరినీ వదలం'
- పోలీసులకు బెదిరింపులు

నెల్లూరు(క్రైమ్): 'వచ్చేది మా ప్రభుత్వం.. ఎవరినీ వదలం.' అంటూ టీడీపీ నాయకుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బాలాజీనగర్ పోలీసులను బెదిరించారు. పోలీసులు, సేకరించిన సమాచారం మేరకు. 13వ డివిజన్‌లో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేస్తుండగా.. అది అక్రమ నిర్మాణమంటూ శనివారం తెలుగుదేశం నాయకులు అతడితో ఘర్షణకు దిగారు. దీంతో అటుగా వెళ్తున్న బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్ రాములునాయక్ వారిని అడ్డుకున్నారు. దీంతో టీడీపీ నేతలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. సివిల్ వివాదం కావడంతో కోర్టులో లేదా మున్సిపల్, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వారికి ఇన్‌స్పెక్టర్ సూచించారు. ఈ విషయాన్ని టీడీపీ చోటా నాయకుడు చైతన్య దొంగచాటుగా వీడియో తీస్తుండటాన్ని గమనించి స్టేషన్ ఆవరణలో వీడియో తీయకూడదని ఇన్‌స్పెక్టర్ అతడికి చెప్పాడు. ఈక్రమంలో ప్రమాదవశాత్తు చైతన్య ఫోన్ కిందపడిపోయింది. అంతలో స్టేషన్‌కు చేరుకున్న టీడీపీ నాయకుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి 'మావారినే ఇబ్బంది పెడతావా? హద్దు మీరి ప్రవర్తిస్తున్నావు. వచ్చేది మా ప్రభుత్వం. ఏ ఒక్కరినీ వదిలేదలను.' అని బెదిరించారు. అనుచిత వ్యాఖ్యలు చేశారు. అటుగా వెళ్తున్న వారు, స్థానికులు శ్రీనివాసులురెడ్డి తీరును తప్పుబట్టారు.

తమిళనాడులో విద్యార్థి ఆత్మహత్య


చరణ్ (ఫైల్)

తిరువళ్లూరు: తమిళనాడు రాష్ట్రం అరణ్ వాయల్‌కుప్పం సమీపంలోని ప్రత్యూష ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థి చరణ్ (20) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. కావలి సమీపంలోని గౌరవరం ప్రాంతానికి చెందిన పిచ్చిరెడ్డి కుమారుడైన చరణ్ ప్రత్యూష తెలుగు మైనారిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఫస్టియర్ కంప్యూటర్ సైన్స్ చదువుతూ అక్కడే హాస్టల్లో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి క్యాంటీన్‌లో భోజనం చేసి రూమ్‌కి వెళ్లి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. చరణ్ ఆత్మహత్య విషయాన్ని శనివారం గుర్తించిన సహచర విద్యార్థులు, కళాశాల నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అసిస్టెంట్ కమిషనర్ ముత్తువేల్‌పాండి, తిరువళ్లూరు తహసీల్దార్ మదియళగన్ సెవ్వాపేట పోలీసులు విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువళ్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాస్టల్ వార్డెన్‌ను ప్రశ్నించారు. ప్రాథమిక విచారణలో ఇంజినీరింగ్ కష్టంగా మారిందని, సరిగ్గా చదవకపోవడంతో మానసికఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. తొలుత ఈసీఈ విభాగంలో చేరిన చరణ్ డిసెంబర్ 20న కంప్యూటర్ సైన్స్‌కు మారాడు. అయితే మళ్లీ ఈసీఈకి మారేందుకు యత్నించినట్లు పోలీసులు తెలిపారు.

హెచ్చరిక నోటీసు

నా కక్షిదారులైన 1. ఇనుకుర్తి రామసుబ్బయ్య 2. ఇనుకుర్తి శేషయ్య, 3. ఇనుకుర్తి వెంకట రామయ్య, 4. ఇనుకుర్తి శ్రీహరి, చేజర్ల మండలం, నాగులవెల్లటూరు గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియ జేయుదమేమనగా తమకు మరియు పేర శ్రీనివాసులు, పేర వీరయ్యలకు ఉమ్మడిగా సంక్రమించి హక్కుకలిగిన క్రింది షెడ్యూలు దాఖలా భూమిని పై తెల్పిన ఇద్దరు అనగా పి.శ్రీనివాసులు, పి.వీరయ్యలు సదరు భూమి వారిదని నమ్మబూపి ఇతరులకు విక్రయించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలియుచున్నది. సదరు భూమిపై నా కక్షిదారులకు కూడా ఉమ్మడి అవిభక్త భాగం ఉన్నందున సదరు షెడ్యూలు భూమిని ఎవ్వరైనా కొనుగోలు చేసిన యెడల అట్టి క్రయవిక్రయాలు చట్టరీత్యా చెల్లవని, అవి మోసపూరిత చర్యలుగా భావించ పడతాయని పైగా నా కక్షిదారులకు బద్ధగించవని తెలియజేయడమైనది

ఆస్తి షెడ్యూలు

నెల్లూరు రి॥డి॥ ఆలాకా నెల్లూరు సు॥రి॥లో చేరిన నెల్లూరు నగరం, నెల్లూరు బిట్-1 సర్వే నెం: పాతది. 1576/331 & 1576/332, కొత్త సర్వే నెం. 631/4A1 య.0.34సెంట్లు, 631/4A2, య.0.62 సెంట్లు, 631/4B, య.0.66 సెంట్లు వెరశి 1.62 సెంట్లు కొలతల ప్రకారం య.1.45 సెంట్లు భూమికి **హద్దులు: తూర్పు:** సర్వేపల్లి కాలువ, **దక్షిణం:** పారుదల కాలువ, **పడమర:** కాకుపల్లి కాలువ, **ఉత్తరం:** గుండాల రమణారెడ్డి భూమి.

యీ హద్దులలోని య.1-45 సెంట్లు భూమి, నీటి పారుదల, యీజ్‌మెంట్ హక్కులతోటి.

అరిగెల నాగేంద్రసాయి, B.A., B.L.,
న్యాయవాది, మాగుంట లేఅవుట్,
నెల్లూరు. సెల్: 9866187036

నెల్లూరు.
4-2-2023

హెచ్చరిక నోటీసు

నా కక్షిదారులైన 1. ఇనుకుర్తి రామసుబ్బయ్య 2. ఇనుకుర్తి శేషయ్య, 3. ఇనుకుర్తి వెంకట రామయ్య, 4. ఇనుకుర్తి శ్రీహరి, చేజర్ల మండలం, నాగులవెల్లటూరు గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియ జేయుదమేమనగా తమకు మరియు పేర శ్రీనివాసులు, పేర వీరయ్యలకు ఉమ్మడిగా సంక్రమించి హక్కుకలిగిన క్రింది షెడ్యూలు దాఖలా భూమిని పై తెల్పిన ఇద్దరు అనగా పి.శ్రీనివాసులు, పి.వీరయ్యలు సదరు భూమి వారిదని నమ్మబూపి ఇతరులకు విక్రయించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలియుచున్నది. సదరు భూమిపై నా కక్షిదారులకు కూడా ఉమ్మడి అవిభక్త భాగం ఉన్నందున సదరు షెడ్యూలు భూమిని ఎవ్వరైనా కొనుగోలు చేసిన యెడల అట్టి క్రయవిక్రయాలు చట్టరీత్యా చెల్లవని, అవి మోసపూరిత చర్యలుగా భావించ పడతాయని పైగా నా కక్షిదారులకు బద్ధగించవని తెలియజేయడమైనది

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రి॥డి॥ ఆలాకా నెల్లూరు సు॥రి॥లో చేరిన నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో చేరిన నెల్లూరు నగరం, నెల్లూరు బిట్-2 ఏరియా సర్వే నెం: 418-3F య.0-93సెంట్లుకు **హద్దులు: తూర్పు:** దామవరపు శంకరయ్య భూమి, **దక్షిణం:** డొంక, **పడమర:** పూజారి చిన్నయ్య భూమి కొంతవరకు, నంబూరు బాలయ్య నాయుడు భూమి కొంతవరకు, **ఉత్తరం:** దామవరపు శంకరయ్య భూమి.

యీ హద్దులలోని య.0-93 సెంట్లు భూమి, ఇందుకు సంబంధించి నీటి పారుదల, వగైరా హక్కులతోటి.

అరిగెల నాగేంద్రసాయి, B.A., B.L.,
న్యాయవాది, మాగుంట లేఅవుట్,
నెల్లూరు. సెల్: 9866187036

నెల్లూరు.
4-2-2023

పురపాలక సంఘు కార్యాలయము, కందుకూరు

ఆర్.ఓ.సి నెం: 184/2023/ఇ1 | తేది: 04.02.2023

బహిరంగ వేలం నోటీసు

కందుకూరు పురపాలక సంఘం నందు వెటర్నరీ హాస్పిటల్ వద్ద గల పంప్ హౌస్ మరియు ఎస్ ఎస్ ట్యాంక్ నందు ఉన్నటువంటి ఈ క్రింది తెలిపిన స్క్రాప్ (పాత సామానులు) కేజీల చొప్పున వేలం పాట పాడుకొని తరలించుటకు తేది. 14.02.2023 ఉదయం 11.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనర్ గారిచే గానీ లేక వారి యొక్క అధికారము పొందిన వేరొక అధికారిచే గానీ బహిరంగ వేలం జరుపబడును.

వ. నెం	వస్తువుల వివరములు	చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము	దాఖలు పరచవలసిన సాల్వేన్సీ
1	పాత బోర్ వెల్ సామాన్లు మరియు పాత ఇనుప పరికరాలు	50000/-	100000/-
2	S.V ల్యాంప్స్, పాత ట్యూబ్ లైట్స్ మరియు బ్యాటరీస్	10000/-	50000/-
3	పాత టైర్స్	1000/-	5000/-
4	పాత మోటార్లు	20000/-	50000/-

గమనిక:- 1. పాత సామానుతో వున్న మెటీరియల్‌ను విభజించి ఒక్కో రకానికి ఒక్కో రేటు కేజీల చొప్పున నిర్ణయించి వేలం పాట పెట్టబడును.
2. ఖరారు అయిన హెచ్చు పాట దారుడు మునిసిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారుల సమక్షములో మొత్తము సామాను బరువును తూకము వేసిన పిదప చెల్లించవలసిన నగదును మున్సిపల్ ఖాజానాలో చెల్లించవలెను.
ఏ కారణము తెలుపకనే వేలంపాట నిలిపివేయుటకు కానీ, వాయిదా వేయుటకు గానీ పురపాలకసంఘము వారికి అధికారము కలదు. పూర్తి వివరములకు పురపాలకసంఘ కార్యాలయము పని దినముల నందు ఇంజనీరింగ్ విభాగము నందు అడిగి తెలుసుకొనవలెను.

కమీషనరు
కందుకూరు పురపాలక సంఘం.

న్యాయవాదిపై పోలీసులకు ఫిర్యాదు

- నగదు జమచేయడంలో చేతివాటం
- కేసు నమోదు

ఆత్మకూరు: కోర్టు కేసుకు సంబంధించిన నగదును బ్యాంకులో జమ చేయడంలో చేతివాటం చూపిన న్యాయవాదిపై మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరింటెండెంట్, సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై ఎం.శివశంకర్రావు కథనం మేరకు.. కోర్టులో ఓ కేసుకు సంబంధించిన రూ.23,320ను బ్యాంకులో జమ చేయాలని ఇటీవల న్యాయవాది హరికృష్ణకు సూపరింటెండెంట్ ఇచ్చాడు. అయితే హరికృష్ణ బ్యాంకులో కేవలం రూ.3,320 మాత్రమే జమ చేసినట్లు ఆలస్యంగా తమ దృష్టికి వచ్చిందని కోర్టు సిబ్బంది ఎస్సైకి వివరించారు. దీంతో శనివారం న్యాయవాది హరికృష్ణపై లిఖితపూర్వక ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్)	: 97
లేయర్ (లైవ్)	: 80
బ్రాయిలర్ చికెన్	: 176
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 196
లేయర్ చికెన్	: 136

పొదలకూరు

నిమ్మధరలు (కిలో)



పెద్దవి	: రూ.36
సన్నవి	: రూ.24
పండ్లు	: రూ.9

(1.పేక్ తువాయి) 216	గ్రామకంఠం	కాంపెల్లి సుబ్బయ్య, తండ్రి వెంకయ్య	మెరక	1-105	295.795	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, సిసి ఫ్లోరింగ్	చింత-1, మునగ-1, జామ-1
217	గ్రామ కంఠం	కాంపెల్లి రవి,తండ్రి సుబ్బయ్య	మెరక	1\106	602.361	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, సి సి ఫ్లోరింగ్	---
218	గ్రామ కంఠం	కంపెల సూరమ్మ,భర్త సుబ్బయ్య	మెరక	10\167	244.881	లాఫ్ షెడ్, సిసి ఫ్లోరింగ్, అటక, లాఫ్ షెడ్ పెంక, పశువుల షెడ్	---
219	గ్రామ కంఠం	బొర్రా వెంకటసుబ్బయ్య తండ్రి లక్ష్మీనారాయణ	మెరక	1\103	310.691	లాఫ్ షెడ్, గోడలు, అటక	జామ-3, మునగ-1
220	గ్రామ కంఠం	పుల్లింగుల పుటమ్మ,భర్త రాములు	మెరక	1\103	138.317	లాఫ్ షెడ్, గోడలు, అటక, పందిరి	జామ-1
221	గ్రామ కంఠం	గుమ్మల గోవర్ధన,భర్త పుల్లయ్య	మెరక	1-102	350.261	లాఫ్ షెడ్, గోడలు, అటక, పందిరి	---
222	గ్రామ కంఠం	గుమ్మల వెంకటేశ్వరరావు, తండ్రి వంటే	మెరక	1-100	363.392	లాఫ్ షెడ్, గోడలు, పశువుల షెడ్	---
223	గ్రామ కంఠం	గుమ్మల చంటియ్య, తండ్రి ముత్యయ్య	మెరక	1-99	647.778	లాఫ్ షెడ్, గోడలు, అటక, కిచెన్ షెడ్, డిడక్ గోడలు, సిసి ఫ్లోరింగ్	జామ-1, సుబాబుల్-3, టేకు-35
224	గ్రామ కంఠం	షేక్ మెహబూబీ, తండ్రి వలీ	మెరక	1-97	334.33	లాఫ్ షెడ్, గోడలు, అటక, కిచెన్ షెడ్, డిడక్ గోడలు, సిసి ఫ్లోరింగ్ , డిడక్ ఫ్లోర్	---
225	గ్రామ కంఠం	షేక్ పుట్లాసాహెబ్, తండ్రి పీరుషేక్	మెరక	1-98	199.026	లాఫ్ షెడ్, గోడలు, అటక	---
226	గ్రామ కంఠం	పదిలం బాబు, తండ్రి సాంబయ్య	మెరక	1\96	248.003	లాఫ్ షెడ్, గోడలు, అటక	వేప-1, జామ-1, రేగు-1
227	గ్రామ కంఠం	సరిపల్లి వీరన్న,తండ్రి వెంకయ్య	మెరక	1-92	369.205	ఏసీసి షెడ్, డిడక్ వాల్స్, డిడక్ ఫ్లోరింగ్	---
228	గ్రామ కంఠం	పదిలం వెంకటేశ్వర్లు,తండ్రి చిన్నమల్లయ్య	మెరక	---	279.864	లాఫ్ షెడ్, అటక	---
229	గ్రామ కంఠం	పదిలం సత్యనారాయణ, తండ్రి వెంకటేశ్వరరావు	మెరక	1-88	269.046	ఏసీసి షెడ్, లాఫ్ పెనక, డిడక్ వాల్స్, కంపౌండ్ వాల్స్, ఫ్లోరింగ్	సీతాఫలం-1
230	గ్రామ కంఠం	పదిలం నాగమణి,భర్త సత్యనారాయణ	మెరక	1-88	351.983	ఏసీసి షెడ్, డిడక్ వాల్స్, సిసి ఫ్లోరింగ్	---
231	గ్రామ కంఠం	పదిలం బాబు, తండ్రి సాంబయ్య	మెరక	1\96	334.545	టీఆర్‌సీఆర్ కండిషన్	---
232	గ్రామ కంఠం	మంచెర్ల రాములు, తండ్రి బోలు	మెరక	---	388.472	లాఫ్ రూఫ్, గోడలు, అటక, సిసి ఫ్లోరింగ్	---
233	గ్రామ కంఠం	షేక్ ఖమునిసా బేగం, భర్త రహీమ్	మెరక	---	430.56	లాఫ్ రూఫ్, గోడలు, అటక, ఏసీసి పెనక, డిడక్ వాల్స్	టేకు-1, కొబ్బరి-1, ఆరెంజ్-1, నిమ్మ-1, జామ-4, సీతాఫలం-2,
234	గ్రామ కంఠం	గుమ్మల మహాలక్ష్మి,భర్త మల్లయ్య	మెరక	1-79	90.525	ఏసీసి షెడ్, డిడక్ వాల్స్, సిసి ఫ్లోరింగ్	జామ-1
235	గ్రామ కంఠం	గుమ్మల వెంకటేశ్వరరావు, తండ్రి లక్ష్మయ్య	మెరక	1-81	232.502	లాఫ్ రూఫ్, అటక	---
236	గ్రామ కంఠం	గుమ్మల పుల్లారావు, తండ్రి లక్ష్మయ్య	మెరక	1-80	208.283	ఏసీసి షెడ్, మట్టి గోడలు	---
237	గ్రామ కంఠం	షేక్ అబ్దుల్ అజీజ్, తండ్రి యం ఫిదెన్	మెరక		1015.05	ఏసీసి షెడ్, కవ బోర్డ్స్ ఏసి, పెనక, డిడక్ గోడలు, పశువుల షెడ్	చింత-1, టేకు-2, జామ-4, నిమ్మ-1, స్వీట్ ఆరెంజ్-1, ఆరెంజ్-1
238	గ్రామ కంఠం	షేక్ హసన్బీ, తండ్రి మొహిద్దీన్	మెరక	1-108	172.224	లాఫ్, అటక	---
239	గ్రామ కంఠం	షేక్ మౌలానా, తండ్రి మొహిద్దీన్	మెరక	2-187	2716.19	కాలమ్స్ కవ బోర్డులు హై బేస్మెంట్, పారాపెట్ గోడలు ఫ్రేమ్ కేస్, పోర్టికో ఏసీసి డిడక్ గోడలు, ఫ్లోరింగ్, ఆర్ సి సి స్లాబ్ టాయిలెట్లు ఏసీసి -2 నంబర్లు, కాంపౌండ్ వాల్ ఫ్రెంట్ కాంపౌండ్ వాల్	జామ-1, కొబ్బరి-1,
240	గ్రామ కంఠం	కంపెల సత్యం,తండ్రి పుల్లయ్య	మెరక	2-96	512.581	లాఫ్, ఇటుక గోడలు, అటక, సి సి ఫ్లోరింగ్, పందిరి, పశువుల షెడ్	జామ-3, జామాయిల్-2, అరటి-12
241	గ్రామ కంఠం	సరిపల్లి భద్రం,తండ్రి వెంకయ్య	మెరక		280.295	లాఫ్, డిడక్ గోడలు, అటక	నిమ్మ-1, టేకు-3, సీతాఫలం-2
242	గ్రామ కంఠం	పానగంటి హరిబాబు,తండ్రి హరిబాబు	మెరక	1-75	499.45	లాఫ్, డిడక్ గోడలు, పశువుల షెడ్	---
243	గ్రామ కంఠం	కంపెల రమణయ్య, తండ్రి చిన్నయ్య	మెరక	1-69	630.663	లాఫ్ షెడ్, పశువుల షెడ్,ఏసీసి షెడ్, డిడక్ వాల్స్	---
244	గ్రామ కంఠం	మంచర్ల వీరమ్మ,తండ్రి రాములు	మెరక	1-70	96.876	లాఫ్	---
245	గ్రామ కంఠం	మంచెర్ల సత్యం, తండ్రి రాములు	మెరక	1-72	483.196	లాఫ్, మట్టిగోడలు, అటక	---
246	గ్రామ కంఠం	మంచర్ల నారాయణ, తండ్రి బుల్లియ్య	మెరక	1-71	165.766	లాఫ్, మట్టిగోడలు, అటక	---
247	గ్రామ కంఠం	మంచర్ల చంద్రన్న,తండ్రి రాములు	మెరక	1-73	172.224	లాఫ్, మట్టిగోడలు, అటక	---
248	గ్రామ కంఠం	మంచర్ల రమేష్, తండ్రి నారాయణ	మెరక	1-74	124.432	లాఫ్, మట్టిగోడలు, అటక	---
249	గ్రామ కంఠం	పువర్ల లక్ష్మణరావు, తండ్రి భూషణం	మెరక	1-65	593.311	లాఫ్, మట్టిగోడలు, అటక, పందిరి	కొబ్బరి-2, బొప్పాయి-2, జామ-2
250	గ్రామ కంఠం	గుమ్మల సీత, భర్త లక్ష్మయ్య	మెరక	2-31	232.718	లాఫ్, మట్టిగోడలు, అటక	నిమ్మ-1
251	గ్రామ కంఠం	పొప్పురాల కన్నమ్మ,భర్త భూషణం	మెరక	1-64	96.876	లాఫ్, మట్టిగోడలు, అటక	కొబ్బరి-1, సీతాఫలం-1, జామ-1
252	గ్రామ కంఠం	నకిరకంటి ప్రభావతి,భర్త రాము	మెరక	1-66	337.559	లాఫ్, మట్టిగోడలు, అటక	వేప-2
253	గ్రామ కంఠం	పొప్పురాల అనంతలక్ష్మి,భర్త లింగరావు	మెరక	1-64	131.859	లాఫ్, మట్టిగోడలు, అటక	జామ-1
254	గ్రామ కంఠం	కంపెల హరిబాబు,తండ్రి సత్యం	మెరక	10-159	468.126	డిడక్ వాల్స్, డిడక్ ఫ్లోరింగ్, పశువుల షెడ్	---
255	గ్రామ కంఠం	వాళ్ల మల్లేష్, తండ్రి నరసయ్య	మెరక	1-61	775.546	లాఫ్ రూఫ్, గోడలు, అటక, ఏసీసి షెడ్, డిడక్ వాల్స్, లాఫ్ షెడ్, పందిరి	నిమ్మ-1, వేప-1
256	గ్రామ కంఠం	జార్జి వాసయ్య, తండ్రి వెంకయ్య	మెరక	1-60	223.891	లాఫ్ రూఫ్ , గోడలు, అటక	---
257	గ్రామ కంఠం	చిమడబోయిన ముత్యమ్మ,భర్త లక్ష్మయ్య	మెరక	1-49/1	172.224	లాఫ్ రూఫ్ , గోడలు, అటక	---
258	గ్రామ కంఠం	కంపెల్ల నమ్మక్క,భర్త రాము	మెరక	1-56	178.252	ఏసీసి షెడ్, డిడక్ వాల్స్, అటక	---
259	గ్రామ కంఠం	కంపెల్ల మంగమ్మ,భర్త వెంకన్న	మెరక	1-55	227.766	లాఫ్ షెడ్ , గోడలు, అటక	---
260	గ్రామ కంఠం	కంపెల నరసింహారావు, తండ్రి శ్రీరామమూర్తి	మెరక	1-57	67.275	లాఫ్, షెడ్ , గోడలు, అటక	---
261	గ్రామ కంఠం	పానగంటి వెంకటనరసయ్య, తండ్రి గోపాల్ అయ్య	మెరక	1-52	685.667	లాఫ్ షెడ్, గోడలు, అటక, సిసి, ఏసీసి షెడ్, డిడక్ వాల్స్, అటక	---
262	గ్రామ కంఠం	పొగంటి శ్రీను,తండ్రి వెంకటనరసయ్య	మెరక	1-54	87.188	లాఫ్, షెడ్ , గోడలు, అటక	---
263	గ్రామ కంఠం	పానగంటి చంద్రన్న, తండ్రి లక్ష్మయ్య	మెరక	1-51	742.823	ఏసీసి షెడ్, కబోర్డ్స్,ఏసీసి, పెనక, డిడక్ వాల్స్, పందిరి, సిసి ఫ్లోరింగ్	---
264	గ్రామ కంఠం	పానగంటి సాయమ్మ,భర్త లక్ష్మయ్య	మెరక	1-44	96.876	లాఫ్, షెడ్ , గోడలు, అటక	---
265	గ్రామ కంఠం	కంపెల సత్యం, తండ్రి లక్ష్మయ్య	మెరక	1-48	705.687	ఏసీసి షెడ్, కబోర్డ్స్,ఏసీసి, పెనక, డిడక్ వాల్స్, సిసి ఫ్లోరింగ్	జామ-1
266	గ్రామ కంఠం	కంపెల అదెమ్మ, భర్త లక్ష్మయ్య	మెరక	1-49	128.092	లాఫ్ రూఫ్, అటక	బొప్పాయి-2
267	గ్రామ కంఠం	పానగంటి చిన్నయ్య,తండ్రి విజయ	మెరక	1-47	802.241	ఏసీసి షెడ్, కబోర్డ్స్,ఏసీసి, పెనక, డిడక్ వాల్స్, లాఫ్ రూఫ్, అటక, సిసి ఫ్లోరింగ్, పశువుల షెడ్	---
268	గ్రామ కంఠం	పారగంటి మల్లయ్య,భర్త లక్ష్మయ్య	మెరక	1-34	313.771	లాఫ్, రూఫ్, అటక, గోడలు,	---
269	గ్రామ కంఠం	గుమ్మళ్ల మంగమ్మ, భర్త నాగేశ్వరరావు	మెరక	1-35	103.442	లాఫ్, రూఫ్, అటక, గోడలు, సిసి ఫ్లోరింగ్	---
270	గ్రామ కంఠం	పానగంటి సామయ్య, తండ్రి మల్లయ్య	మెరక	1-36	383.091	లాఫ్, రూఫ్, అటక, సీసీ ఫ్లోరింగ్, లాఫ్ రూఫ్	---
271	గ్రామ కంఠం	మంచర్ల లక్ష్మి,భర్త లక్ష్మయ్య	మెరక	1-23	69.966	లాఫ్ రూఫ్, అటక	---
272	గ్రామ కంఠం	మాటూరి కళావతి,భర్త శ్రీరాములు	మెరక	1-46	264.741	ఏసీసి షెడ్, డిడక్ వాల్స్, డిడక్ ఫ్లోర్	---
273	గ్రామ కంఠం	పానగంటి పెంటయ్య, తండ్రి నరసింహులు	మెరక	1-45	262.749	లాఫ్ రూఫ్, డిడక్ వాల్స్, అటక, లాఫ్ పెనక, డిడక్ వాల్స్	---
274	గ్రామ కంఠం	బయ్యారపు లక్ష్మణరావు, తండ్రి యొహన	మెరక	4-42	483.088	కబోర్డ్స్	---
275	గ్రామ కంఠం	అందారపు నాగమణి, తండ్రి సోమయ్య	మెరక	1\43	426.254	లాఫ్, షెడ్, గోడలు, అటక, పశువుల పాక	గానుగ-1
276	గ్రామ కంఠం	బొర్రా ముత్యమ్మ,భర్త వెంకటనరసయ్య	మెరక	1-44	113.022	లాఫ్ , అటక, డిడక్ వాల్స్	---
277	గ్రామ కంఠం	పానగంటి రామకృష్ణ, తండ్రి వెంకటనరసయ్య	మెరక	1-53	674.473	ఏసీసి రూఫ్ షెడ్, డిడక్ వాల్స్, డిడక్ ఫ్లోరింగ్, ఏసీసి షెడ్, పశువుల షెడ్	---
278	గ్రామ కంఠం	పానగంటి రమణయ్య, తండ్రి లక్ష్మయ్య	మెరక	1-41/1	480.541	ఏసీసి రూఫ్ షెడ్, కబోర్డ్స్, పశువుల షెడ్	---
279	గ్రామ కంఠం	మంచర్ల రాజమ్మ, తండ్రి సత్యం	మెరక	1-40	361.455	లాఫ్ షెడ్, వాల్స్, అటక, పందిరి	---
280	గ్రామ కంఠం	పానగంటి మంగయ్య, తండ్రి ముత్యయ్య	మెరక	1-39	407.094	లాఫ్ షెడ్, అటక, సీసీ ఫ్లోర్, సి సి ఫ్లోరింగ్	---
281	గ్రామ కంఠం	పానగంటి సోమయ్య, తండ్రి చంద్రన్న	మెరక	1-59	172.224	లాఫ్ షెడ్, అటక, సిసి ఫ్లోరింగ్	---
282	గ్రామ కంఠం	గుమ్మల వెంకటనరసయ్య, తండ్రి నీలయ్య	మెరక	1-38	185.272	లాఫ్ షెడ్, అటక, గ్రీన్ ఫ్లోరేజ్	---
283	గ్రామ కంఠం	గుమ్మళ్ల కుమారస్వామి, తండ్రి నీలయ్య	మెరక	1-37	163.613	లాఫ్ షెడ్, అటక	---
284	గ్రామ కంఠం	మంచర్ల సాయిబాబు,తండ్రి లక్ష్మయ్య	మెరక	1-24	404.463	ఏసీసి షెడ్, ఓల్డ్ ప్రెషర్, అటక, కబోర్డ్స్	---
285	గ్రామ కంఠం	మంచర్ల గణపతి, తండ్రి పకీర్	మెరక	10-101	436.588	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, లాఫ్ షెడ్	---
286	గ్రామ కంఠం	మాచర్ల భాస్కరరావు, తండ్రి పకీర్	మెరక	1-25	248.003	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
287	గ్రామ కంఠం	మాచర్ల భాస్కరరావు, తండ్రి పకీరు	మెరక	1-25	426.254	ఏసీసి షెడ్, లాఫ్ కబోర్డ్స్, వాల్స్, అటక, సి సి ఫ్లోరింగ్	---
288	గ్రామ కంఠం	మంచర్ల నాగేశ్వరరావు, తండ్రి కృష్ణమూర్తి	మెరక	1-26	348.754	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
289	గ్రామ కంఠం	మంచర్ల నాగేశ్వరరావు, తండ్రి కృష్ణమూర్తి	మెరక	1-26	207.207	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
290	గ్రామ కంఠం	మంచర్ల వెంకటేశ్వర్లు,తండ్రి బుల్లయ్య	మెరక	1-28	430.99	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, పశువుల షెడ్	---
291	గ్రామ కంఠం	మంచర్ల బాబు, తండ్రి రాములు	మెరక	1-29	227.766	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
292	గ్రామ కంఠం	మంచర్ల సోమయ్య, తండ్రి నారాయణ	మెరక	1-30	120.127	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, సి సి ఫ్లోరింగ్	---
293	గ్రామ కంఠం	మంచర్ల గంగయ్య,తండ్రి పుల్లయ్య	మెరక	1\31	313.878	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
294	గ్రామ కంఠం	మంచర్ల రత్నబాబు, తండ్రి గంగయ్య	మెరక	1-32	415.598	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, సి సి ఫ్లోరింగ్	---
295	గ్రామ కంఠం	పానగంటి సీతమ్మ, తండ్రి నాగయ్య	మెరక	1-20	268.992	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
296	గ్రామ కంఠం	పానగంటి వెంకటేశ్వరరావు, తండ్రి నాగయ్య	మెరక	1-22	131.751	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, సి సి ఫ్లోరింగ్	---
297	గ్రామ కంఠం	పానగంటి హరి బాబు తండ్రి లక్ష్మయ్య	మెరక	1-19	96.876	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
298	గ్రామ కంఠం	కోటాటి సాయి వాణి భర్త పార్థసారధి	మెరక	1-18	1001.27	ఆర్ సి సి, ఏసీసి, డిడక్ వాల్స్, డిడక్ ఫ్లోరింగ్, పశువుల షెడ్	---
299	గ్రామ కంఠం	పోనుగంటి చిన్న వెంకమ్మ భర్త పిచ్చయ్య	మెరక	1-70	172.224	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక	---
300	గ్రామ కంఠం	పోనుగంటి చిన్న ముత్యాలు భర్త పిచ్చయ్య	మెరక	---	347.893	లాఫ్ షెడ్, మట్టి గోడలు, అటక, డిడక్ వాల్స్	---
301	గ్రామ కంఠం	పోనుగంటి సీతారామయ్య తండ్రి వీరవెంకయ్య	మెరక	1-14	552.193	ఏసీసి షెడ్, ఏసీసి పెనక, డిడక్ వాల్స్	---
302	గ్రామ కంఠం	పోనుగంటి లక్ష్మయ్య తండ్రి వీర వెంకయ్య	మెరక	1-12	330.67	ఏసీసి షెడ్, ఏసీసి పెనక, డిడక్ వాల్స్	---
303	గ్రామ కంఠం	పానుగంటి బుల్లిబాబు తండ్రి లక్ష్మయ్య	మెరక	1-12	330.67	ఏసీసి షెడ్, ఏసీసి పెనక, డిడక్ వాల్స్	---
304	గ్రామ కంఠం	పోనుగంటి శ్రీనివాసు తండ్రి లక్ష్మయ్య	మెరక	1-13	266.086	ఏసీసి షెడ్, పశువుల షెడ్	---
305	గ్రామ కంఠం	పోనుగంటి శ్రీరాములు తండ్రి వీరవెంకయ్య	మెరక	1-10	662.631	ఏసీసి షెడ్, ఓల్డ్ లాఫ్ షెడ్, ప్రెషర్, ఏసీసి పెనక, డిడక్ వాల్స్	---
306	గ్రామ కంఠం	పోనుగంటి భూషణం తండ్రి వీరవెంకయ్య	మెరక	1-7	384.49	లాఫ్ షెడ్, అటక, ఏసీసి షెడ్, ఓల్డ్ లాఫ్ ప్రెషర్ డిడక్ వాల్స్	---
307	గ్రామ కంఠం	కూనవరపు వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య	మెరక	1-20	380.75	ఏసీసి షెడ్, ఓల్డ్ లాఫ్ షెడ్, ప్రెషర్, ఏసీసి పెనక, అటక, పశువుల షెడ్	---
308	గ్రామ కంఠం	కూనవరపు రమణయ్య తండ్రి వెంకట నరసయ్య	మెరక	---	497.397	లాఫ్ షెడ్, వాల్స్, పశువుల షెడ్	---
309	గ్రామ కంఠం	కంపెళ రాములు తండ్రి ముత్యాలు	మెరక	---	139.501	పశువుల షెడ్, గోబర్ గ్యాస్	---
310	గ్రామ కంఠం		మెరక	---	550.171	ఆర్ సిసి, అటక, కబోర్డ్స్, గ్రీన్ స్టోరేజ్, ఏసీసి పెనక, డిడక్ వాల్స్, పశువుల షెడ్	---
311	గ్రామ కంఠం	కంపెళ నరసింహారావు తమ్ముడు రాములు	మెరక	---	681.576	లాఫ్ షెడ్, వాల్స్, సి సి ఫ్లోరింగ్	---
312	గ్రామ కంఠం	కంపెళ నరసింహారావు తండ్రి వెంకట నరసయ్య	మెరక	1-3	423.071	లాఫ్ షెడ్, గోడలు, సి సి ఫ్లోరింగ్, అటక, ఏసీసి షెడ్, డిడక్ వాల్స్	---
313	గ్రామ కంఠం	మాచర్ల పిచ్చయ్య తండ్రి తోలు	మెరక	---	321.305	లాఫ్ షెడ్, గోడలు, సి సి ఫ్లోరింగ్, అటక, కిచెన్ షెడ్ , డిడక్ వాల్స్	---
314	గ్రామ కంఠం	మాచర్ల సుధాకర్ భర్త వెంకట నరసయ్య	మెరక	---	439.171	ఏసీసి షెడ్, గోడలు, పశువుల షెడ్	---
315	గ్రామ కంఠం	మాచెర్ల వెంకటేశ్వర్లు తండ్రి వెంకట నరసయ్య	మెరక	---	370.281	ఏసీసి షెడ్, గోడలు, పశువుల షెడ్	---
316	గ్రామ కంఠం	మాచెర్ల వెంకట నరసయ్య తండ్రి తోటయ్య	మెరక	---	163.72	ఏసీసి షెడ్, గోడలు, పశువుల షెడ్	---
317	గ్రామ కంఠం	మంచర్ల ఫకీరు తండ్రి తోటయ్య	మెరక	---	144.668	ఏసీసి షెడ్, గోడలు, పశువుల షెడ్	---
318	గ్రామ కంఠం	గుండారపు వెంకటేశ్వర రావు తండ్రి నీలయ్య	మెరక	---	559.944	లాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, పశువుల షెడ్	---
319	గ్రామ కంఠం	గుండారపు వెంకన్న బాబు తండ్రి రాజయ్య	మెరక	---	269.1	లాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, పశువుల షెడ్	---
320	గ్రామ కంఠం	గుండారపు వెంకటేశ్వరరావు తండ్రి సన్యాసి	మెరక	---	746.591	లాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, పశువుల షెడ్, సి సి ఫ్లోరింగ్	---
321	గ్రామ కంఠం	పానగంటి వెంకట నరసయ్య తండ్రి చిన్న లక్ష్మయ్య	మెరక	---	347.139	లాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, పశువుల షెడ్, సి సి ఫ్లోరింగ్	కొబ్బరి-1
322	గ్రామ కంఠం	పానగంటి చిన్నలక్ష్మయ్య తండ్రి ముక్కయ్య	మెరక	---	193.321	లాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, పశువుల షెడ్, సి సి ఫ్లోరింగ్	---
323	గ్రామ కంఠం	గుమ్మల రాము తండ్రి సారయ్య	మెరక	---	198.919	లాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్	---
324	గ్రామ కంఠం	పానగంటి కొండమ్మ భర్త పెంటయ్య	మెరక	---	356.204	లాఫ్ షెడ్, వాల్స్, అటక, సి సి ఫ్లోర్, లాఫ్ పెనక, గ్రీన్ స్టోరేజ్	మామిడి-1, జామ-1
325	గ్రామ కంఠం	బయ్యారపు మల్లికార్జున రావు తండ్రి వెంకన్న	మెరక	---	509.914	లాఫ్ షెడ్, వాల్స్, అటక, ఏ సిసి పెనక, డిడక్ వాల్స్, గ్రీన్ స్టోరేజ్	కొబ్బరి-2, నిమ్మ-1
326	గ్రామ కంఠం	బయ్యారపు రవి తండ్రి వెంకన్న	మెరక	---	367.052	ఏసి సి వాల్స్, అటక	---
327	గ్రామ కంఠం	కాంపెల్లి బాబు తండ్రి వెంకయ్య	మెరక	---	499.581	లాఫ్ షెడ్, వాల్స్, అటక, సీసీ ఫ్లోరింగ్, గ్రీన్ స్టోరేజ్	మామిడి-12, జామ-3, నిమ్మ-2, నేరేడు-1, అరటి-1
328	గ్రామ కంఠం	గుండారపు నాగేంద్రమ్మ భర్త రామారావు	మెరక	---	163.613	లాఫ్ షెడ్, వాల్స్, అటక, సిసి ఫ్లోర్	---
329	గ్రామ కంఠం	గుమ్మల వెంకన్న తండ్రి సాయిబు	మెరక	2-75	485.672	లాఫ్ షెడ్, వాల్స్, అటక, సీసీ ఫ్లోరింగ్, పందిరి, పశువుల షెడ్	---
330	గ్రామ కంఠం	గుమ్మల సరోజినీ భర్త లక్ష్మణ్	మెరక	---	180.835	లాఫ్ షెడ్, వాల్స్, అటక	---
331	గ్రామ కంఠం	జార్జి విక్టర్ తండ్రి వాసయ్య	మెరక	---	950.245	లాఫ్ షెడ్, బ్రిక్ వాల్స్, అటక, సిసి ఫ్లోర్, ఏసీసి షెడ్, బ్రిక్ వాల్స్, డిడక్ ఫ్లోర్, పశువుల షెడ్, ఏసీసి షెడ్	సీతాఫలం-3, జామ-1, బొప్పాయి-1
332	గ్రామ కంఠం	వర్థినేని వరలక్ష్మి భర్త శ్రీనివాసరావు	మెరక	2-196	254.138	లాఫ్ షెడ్, బ్రిక్ వాల్స్, అటక, లాఫ్ పెనక, బ్రిక్ వాల్స్	మామిడి-1, జామ-1
333	గ్రామ కంఠం	నాగిరెడ్డి సత్యనారాయణ తండ్రి హైదా రెడ్డి	మెరక	2-195	902.023	లాఫ్ షెడ్, వాల్స్, పందిరి, ఏసీసి షెడ్, బ్రిక్ వాల్స్, డిడక్ ఫ్లోర్, పశువుల షెడ్, ఏసీసి ఫ్లోరింగ్	జామ-1, గానుగ-1
334	గ్రామ కంఠం	నాగిరెడ్డి కోటి తండ్రి హైదారెడ్డి	మెరక	2-192	422.057	లాఫ్ షెడ్, బ్రిక్ వాల్స్, అటక, సి సి ఫ్లోరింగ్	టేకు-1, జామ-2, సీతాఫలం-1
335	గ్రామ కంఠం	నాగిరెడ్డి సత్యవతి భర్త హైదారెడ్డి	మెరక	2-194	198.919	లాఫ్ షెడ్, బ్రిక్ వాల్స్, అటక, సి సి ఫ్లోరింగ్	జామ-1, సీతాఫలం-1
336	గ్రామ కంఠం	జార్జి నరిసమ్మ భర్త ముత్యయ్య	మెరక	1-193	129.599	ఏసీసి డిడక్ వాల్స్, అటక, సి సి ఫ్లోరింగ్	---
337	గ్రామ కంఠం	జార్జి వెంకటేశ్వర రావు తండ్రి సత్యనారాయణ	మెరక	2-189	797.828	ఏసీసి , ఏసీసి పెనక, డిడక్ వాల్స్ , సి సి ఫ్లోరింగ్ , పశువుల షెడ్	---
338	గ్రామ కంఠం	జార్జి శ్రీను తండ్రి సత్యం	మెరక	2-191	685.883	ఓల్డ్ ప్రెషర్, లాఫ్ వాల్స్, ఏసీసి పెనక, డిడక్ వాల్స్, సి సి ఫ్లోరింగ్, పశువుల షెడ్, సి సి ఫ్లోరింగ్	---
339	గ్రామ కంఠం	షేక్ ఖాదర్ వలీ తండ్రి జైనుల్లాబి	మెరక	---	368.129	లాఫ్ షెడ్, అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్	---
340	గ్రామ కంఠం		మెరక	---	219.586	లాఫ్ షెడ్, అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్	---
341	గ్రామ కంఠం	షేక్ ఖాజామొహిద్దీన్ తండ్రి గౌస్	మెరక	---	581.256	ఏసీసి అటక, డిడక్ గోడలు, సి సి ఫ్లోరింగ్	---
342	గ్రామ కంఠం	కోటాటి కళ్యాణి దేవి భర్త పార్థసారధి	మెరక	---	1749.1	కబోర్డ్స్, ఎక్స్‌టర్నల్ ఫ్లోరింగ్, పారాపెట్ గోడలు, యార్డ్ వర్టిఫైడ్, ఆర్‌సిసి టాయిలెట్స్, సెప్టిక్ ట్యాంక్, పందిరి, సిసి ఫ్లోర్, ఏసీసి షెడ్, డిడక్ గోడలు, ఏసీసి షెడ్, డిడక్ గోడలు, పశువుల షెడ్, కాంపౌండ్‌వాల్‌లు, గేట్	---
343	గ్రామ కంఠం		మెరక	---	1295.72	ఆర్ సి సి , కబోర్డ్స్, ఎక్స్‌టర్నల్ ఫ్లోరింగ్, పారాపెట్ గోడలు, పోర్టికో ఆర్ సి సి స్లాబ్, డిడక్ వాల్స్, ఏసీ సి షెడ్	---
344	గ్రామ కంఠం	కొప్పూరి దుర్గ ప్రసన్న భర్త సీతారామ శాస్త్రి	మెరక	---	1306.81	కబోర్డ్స్, ఫ్లోరింగ్, పారాపెట్ గోడలు, స్టైర్ కేస్, పోర్టికో, ఆర్‌సిసి స్లాబ్ టాయిలెట్లు, ఏసీసి షెడ్, డిడక్ వాల్స్, డిడక్ ఫ్లోర్, ఏసీసి షెడ్, డిడక్ ఫ్లోర్, లాఫ్ షెడ్, యార్డ్ వాల్స్, అటక, గేట్	---
345	గ్రామ కంఠం	కొప్పూరి రామచంద్ర శర్మ తండ్రి సీతారామ శాస్త్రి	మెరక	---	1058.26	కబోర్డ్స్, ఫ్లోరింగ్, పారాపెట్ గోడలు, స్టైర్ కేస్, పోర్టికో, ఏసీసి షెడ్ , డిడక్ వాల్స్ డిడక్ ఫ్లోర్, పశువుల షెడ్	---
346	గ్రామ కంఠం	బయ్యారపు సత్యం తండ్రి యొహన్ను	మెరక	---	249.94	లాఫ్ , అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, లాఫ్ పెనక, అటక, వాల్స్	మామిడి-1
347	గ్రామ కంఠం	బయ్యారపు నాగమ్మ భర్త యొహన్ను	మెరక	---	174.808	లాఫ్ , అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, పందిరి	చింత-4, వేప-1
348	గ్రామ కంఠం	బయ్యారపు శ్రీను తండ్రి రామయ్య	మెరక	---	698.476	లాఫ్, అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, ఏసీసి పెనక, బ్రిక్ వాల్స్, లాఫ్ పెనక, డిడక్ వాల్స్	---
349	గ్రామ కంఠం	గోప్ప భూ లక్ష్మి భర్త రాజయ్య	మెరక	---	227.766	లాఫ్, అటక, మట్టి గోడలు, సి సి ఫ్లోర్	---
350	గ్రామ కంఠం	గోప్ప సరళ భర్త సాంబశివరావు	మెరక	---	271.253	ఏసీసి షెడ్	---
351	గ్రామ కంఠం	గోప్ప వెంకటారావు తండ్రి శ్రీను	మెరక	---	628.779	సి సి ఫ్లోరింగ్	---
352	గ్రామ కంఠం	గోప్ప పుల్లారావు తండ్రి వెంకన్న	మెరక	---	630.933	ఏసీసి షెడ్, సి సి ఫ్లోరింగ్, గోబర్ గ్యాస్, కాంపౌండ్ వాల్	---
353	గ్రామ కంఠం	బయ్యారపు వెంకన్న తండ్రి వెంకట స్వామి	మెరక	---	539.922	లాఫ్ హౌస్, మట్టి గోడలు, అటక, లాఫ్ పెనక, వాల్స్, పశువుల షెడ్	---
354	గ్రామ కంఠం	గంధం గంటాలు తండ్రి వెంకట రత్నం	మెరక	---	135.626	లాఫ్ హౌస్, మట్టి గోడలు, అటక	---
355	గ్రామ కంఠం	జర్రి పుల్లారావు తండ్రి లక్ష్మణ రావు	మెరక	2-115	551.332	లాఫ్ హౌస్, మట్టి గోడలు, అటక, ఏసీసి పెనక, మట్టి గోడలు, సి సి ఫ్లోర్	జామ-1
356	గ్రామ కంఠం	జర్రి పుల్లారావు తండ్రి లక్ష్మణరావు	మెరక	2-56	287.399	లాఫ్ హౌస్, మట్టి గోడలు, అటక,లాఫ్ పెనక	---
357	గ్రామ కంఠం	గుమ్మ శ్రీను తండ్రి పుల్లయ్య	మెరక	--	270.176	లాఫ్ హౌస్, మట్టి గోడలు, అటక,లాఫ్ ఫ్లోరింగ్	---
358	గ్రామ కంఠం	గుమ్మల మారయ్య తండ్రి వెంకయ్య	మెరక	---	390.733	ఏసీసి వాల్స్, సి సి ఫ్లోరింగ్	---
359	గ్రామ కంఠం	కంపెల్ల పుల్లారావు తండ్రి వెంకట పుల్లావు	మెరక	---	279.972	లాఫ్ వాల్స్, అటక	---
360	గ్రామ కంఠం	గుండారపు శ్రీను తండ్రి మల్లూరు	మెరక	---	439.601	లాఫ్ వాల్స్, అటక, పశువుల షెడ్	---
361	గ్రామ కంఠం	గుండారపు శివ తండ్రి రాములు	మెరక	---	170.202	లాఫ్ హౌస్, గోడలు, అటక, గ్రీన్ స్టోరేజ్ రూమ్ ఆర్ సి సి	---
362	గ్రామ కంఠం	గుండారపు సావిత్రి భర్త వెంకయ్య	మెరక	---	417.344	లాఫ్ హౌస్, గోడలు, అటక, గ్రీన్ స్టోరేజ్ రూమ్, లాఫ్ పెనక, వాల్స్	---
363	గ్రామ కంఠం	గుమ్మల వీరన్న తండ్రి పుల్లారావు	మెరక	---	221.738	లాఫ్ హౌస్, గోడలు, అటక, లాఫ్ పెనక, వాల్స్	---
364	గ్రామ కంఠం	పడిగల ఆది లక్ష్మి భర్త వెంకయ్య	మెరక	---	403.004	లాఫ్ హౌస్, గోడలు, అటక, లాఫ్ పెనక, వాల్స్	---
365	గ్రామ కంఠం	పడిగల రోశయ్య	మెరక	---	627.328	లాఫ్ హౌస్, గోడలు, ఏసీసి షెడ్, పశువుల షెడ్	కొబ్బరి-1
366	గ్రామ కంఠం	షేక్ ఖాదర్ బాబు తండ్రి కొమరయ్య	మెరక	---	323.458	ఏసీసి షెడ్, సి సి ఫ్లోరింగ్	---
367	గ్రామ కంఠం		మెరక	---	237.346	ఏసీసి షెడ్, వాల్స్, అటక	---
368	గ్రామ కంఠం	షేక్ ముల్లో & రజియా భర్త వెంకటేశ్వర రావు	మెరక	---	312.156	లాఫ్ షెడ్, సిసి ఫ్లోర్, అటక	---
369	గ్రామ కంఠం	మునిగల కొమరయ్య తండ్రి వెంకటేశ్వర్లు	మెరక	---	538.2	ఏసీసి షెడ్, సిసి ఫ్లోర్, అటక	నిమ్మ-1
370	గ్రామ కంఠం	పడిగల వెంకట నర్సయ్య తండ్రి ముత్యయ్య	మెరక	---	586.123	లాఫ్ షెడ్,అటక, పశువుల షెడ్, పందిరి, గ్రీన్ స్టోరేజ్	---
371	గ్రామ కంఠం	మాచెర్ల మహా లక్ష్మి భర్త ముత్యాలు	మెరక	---	199.026	లాఫ్ షెడ్, గోడలు, అటక	---
372	గ్రామ కంఠం	షేక్ దుర్గ భర్త రమిజన్న	మెరక	---	230.565	ఏసీసి షెడ్, ఫ్లోర్, వాల్స్	---
373	గ్రామ కంఠం	గుమ్మల సూర్యం తండ్రి వెంకటేష్	మెరక	---	302.361	లాఫ్ షెడ్, గోడలు, అటక	---
374	గ్రామ కంఠం	పడిగల అన్నపూర్ణ తండ్రి లక్ష్మయ్య	మెరక	---	201.5	లాఫ్ రూఫ్ హౌస్, బాంబో మ్యాట్ వాల్స్, అటక	---
375	గ్రామ కంఠం	బేతి వెంకటేశ్వర రావు తండ్రి లక్ష్మయ్య	మెరక	---	640.46	మంగళూరు టైల్ రూఫ్ హౌస్, ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, లాఫ్ రూఫ్, పెనక, గేట్, కాంపౌండ్ వాల్స్, సి సి ఫ్లోరింగ్	---
376	గ్రామ కంఠం	కోడూరి పుల్లారావు తండ్రి భద్రం	మెరక	---	1915.89	ఏసీసి రూఫ్ హౌస్, ఫ్లోరింగ్, ఏసీసి షీట్ రూఫ్, హౌస్, లాఫ్ పశువుల షెడ్, సి సి ఫ్లోర్	---
377	గ్రామ కంఠం	కోడూరి మోహిని (పాప), తండ్రి భద్రం	మెరక	---	278.79	ఏసీసి షీట్ రూఫ్ హౌస్, గోడలు, ఫ్లోరింగ్	---
378	గ్రామ కంఠం	పఖీర్	మెరక	---	369.21	ఏసీసి షీట్ రూఫ్ హౌస్, ఏసీసి షీట్ రూఫ్ వరండ, గోడలు, ఫ్లోర్	---
379	గ్రామ కంఠం	సరిపల్లి వెంకయ్య తండ్రి రామయ్య	మెరక	---	738.41	ఏసీసి షీట్ రూఫ్ హౌస్, ఏసీసి షీట్ రూఫ్ వరండ	---
380	గ్రామ కంఠం	గుమ్మల పుల్లయ్య తండ్రి సూరయ్య	మెరక	---	219.05	లాఫ్ రూఫ్ హౌస్, లాఫ్ రూఫ్ పశువుల షెడ్, వాటర్ ట్యాంక్	---
381	గ్రామ కంఠం	పదిలం నాగేశ్వర రావు తండ్రి రామయ్య	మెరక	---	241.6	ఏసీసి షీట్ రూఫ్ హౌస్, కాంపౌండ్ వాల్	---
382	గ్రామ కంఠం	బత్తి పుల్లమ్మ భర్త వెంకయ్య	మెరక	---	139.39	లాఫ్ రూఫ్ హౌస్, బాంబో మ్యాట్ వాల్స్	తాటి-4, నిమ్మ-2, జామ-1
383	గ్రామ కంఠం	గుమ్మల వెంకన్న తండ్రి భద్రం	మెరక	---	96.88	లాఫ్ రూఫ్ హౌస్, బాంబో మ్యాట్ వాల్స్, అటక	---

బొగ్గుగనులు, జనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూములో గాని వుండి అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- సి.వి.ప్రవీణ్ ఆదిత్య, I.A.S.,
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆఖరి మజిలీలో అన్నీ తామై..

- తండ్రి పాడె మోసిన కుమార్తెలు


తండ్రి పాడెను మోస్తున్న కుమార్తెలు

కైకలూరు: ముగ్గురు కూతుళ్లనూ ఆ తండ్రి అల్లారుముద్దుగా పెంచాడు.. విద్యాబుద్ధులు నేర్పించాడు. అందరినీ ఒక ఇంటివాళ్లను చేశాడు. చివరకు వారే ఆ తండ్రికి ఆఖరి మజిలీలో అన్నీ తామై నిలిచారు. తండ్రి గుండెపోటుతో హఠాత్తుగా చనిపోతే.. పాడె కూడా మోసి.. చితికి నిప్పంటించారు. ఈ ఘటన ఏలూరు జిల్లా కైకలూరు మండలం శృంగవరప్పాడులో జరిగింది. గ్రామానికి చెందిన సైదు మల్లేశ్వరరావు(70), రుద్రావళి దంపతులకు మంగాదేవి, రాధారాణి, గంగాభవాని పిల్లలు. మల్లేశ్వరరావు ఎంపీటీసీగా పనిచేశారు. ఆయన శనివారం గుండెపోటుతో మరణించారు. దీంతో ముగ్గురు కుమార్తెలు గుండెలవిసేలా రోదించారు. శ్మశానవాటిక వరకు పాడెను మోశారు. అనంతరం పెద్ద కుమార్తె మంగాదేవి తండ్రి చితికి నిప్పుపెట్టింది.

మహిళా పాడి రైతులకు మరింత చేయూత

- మరో 150 ఆర్బీకేల్లో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు
- 8,967 ఎఎంసీయూలు, 150 క్యూసీ ల్యాబ్స్ ఏర్పాటు
- కల్తీని పసిగట్టే యంత్రాల ఏర్పాటుతో పాటు రైతులకు శిక్షణ

సాక్షి, అమరావతి: జగనన్న పాల వెల్లువ పథకంలో భాగంగా మహిళా పాడి రైతులకు మరింత చేయూతనిచ్చేందుకు గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 3,108 గ్రామాల్లో 2.60 లక్షల మంది రైతులు రోజుకు సగటున 1.72 లక్షల లీటర్ల పాలు పోస్తున్నారు. వచ్చే రెండు నెలల్లో మరో 1,422 గ్రామాలకూ, మూడేళ్లలో మరో 9 వేల గ్రామాలకు జగనన్న పాల వెల్లువ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు రూ.514.78 కోట్లతో 1,251 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు(బీఎంసీయూ), 2,472 ఆటోమెటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు(ఏఎంసీయూ) కూడా నిర్మిస్తోంది. తాజాగా జాతీయ డెయిరీ అభివృద్ధి కార్యక్రమం(ఎన్పీడీడీ) కింద రూ.202.62 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు మంజూరయ్యింది. ప్రాజెక్టు వ్యయంలో రూ.133.41 కోట్లు కేంద్రం మంజూరు చేస్తుండగా, రూ.69.21 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌గా అందిస్తోంది. ఈ నిధులతో వచ్చే మూడేళ్లలో రూ.26.25 కోట్లతో 150 ఆర్బీకేల పరిధిలో బీఎంసీయూల నిర్మాణంతో పాటు రూ.146.57 కోట్లతో 8,967 ఆర్బీకేల పరిధిలో ఏఎంసీయూలు, 150 ఆర్బీకేల పరిధిలో క్వాలిటీ కంట్రోల్(క్యూసీ) ల్యాబ్‌లు, 280 ఆర్బీకేల పరిధిలో కల్తీని పసిగట్టే యంత్రాలను ఏర్పాటు చేయనున్నారు. సమాచార సాంకేతిక వ్యవస్థ కోసం రూ.5.68 కోట్లు, శిక్షణా కార్యక్రమాలకు రూ.23.14 కోట్లు, ప్లానింగ్ అండ్ మానిటరింగ్‌కు రూ.78 లక్షలు, సర్టిఫికేషన్ కోసం రూ.20 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కింద పాడి నిర్వహణ, పాల సేకరణ, నాణ్యమైన పాల ఉత్పత్తి వంటి అంశాలపై ఆర్బీకేలకు అనుబంధంగా గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసే మహిళా పాడి రైతు సంఘాల సభ్యులకు శిక్షణ ఇస్తారు. ఈ ఏడాది తలపెట్టిన పనుల కోసం రూ.50.67 కోట్లు మంజూరు చేశారు.

తెలుగు 'వికీ'కి వందనం!



ఆంగ్ల వికీపీడియాకు దీటుగా 'తెలుగు వికీ'

- ఉభయ రాష్ట్రాల్లోని జిల్లా పునర్వ్యవస్థీకరణ సమగ్ర సమాచారం నిక్షిప్తం
- 27 వేల రెవెన్యూ గ్రామాల వివరాలతో తెలుగు వికీపీడియా బలోపేతం

సాక్షి, అమరావతి: మనకు ఏదైనా సమాచారం అవసరమైతే మొదటగా వెదికేది వికీపీడియా. ప్రపంచంలో ఎటువంటి సమాచారాన్నైనా ఒక్క క్లిక్‌తో మనకు అందిస్తుంది వికీపీడియా. ఇప్పుడు వికీపీడియా తెలుగులోనూ విశ్వ విజ్ఞానాన్ని అందిస్తోంది. మధురమైన తెలుగు భాషను ప్రపంచానికి పరిచయం చేస్తూనే.. ప్రపంచ విశేషాలను తెలుగు వారికి అందిస్తోంది 'తెలుగు వికీపీడియా'. తొలినాళ్లలో ఎవరూ గుర్తించని ఈ 'అద్భుత తెలుగు సమాచార వేదిక' ఆంగ్ల వికీపీడియాను సైతం అధిగమిస్తోంది. దేశంలోని ఇతర భారతీయ భాషల వికీపీడియాలు కూడా ఇవ్వలేనంతగా తెలుగులో ఖచ్చితత్వంతో కూడిన సమాచారాన్ని సమకూరుస్తోంది. ఈ క్రమంలోనే 2016లో తెలంగాణలో, తాజాగా ఏపీలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత వాటి భౌగోళిక సరిహద్దుల వివరాలను ఒకచోట చేర్చి సమగ్రమైన రూపాన్ని తెలుగు వికీపీడియన్లు అందించడం విశేషం. 2003లో డిసెంబర్ 10న తెలుగు వికీపీడియా అందుబాటులోకి వచ్చినప్పటికీ, 2006 నుంచి పూర్తి స్థాయిలో సమాచారాన్ని అందిస్తోంది.

27వేలకుపైగా గ్రామాల సమాచారం

ఆంగ్ల వికీపీడియాలో వేలాది మంది లక్షల వ్యాసాలు రాస్తుంటారు. కానీ తెలుగు వికీపీడియాలో రాసే వాళ్లను వేళ్లపై లెక్కించవచ్చు. ఐతేనేం .. ఆ కొద్దిమందే సమగ్ర సమాచారాన్ని అందిస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో 27 వేలకు పైగా రెవెన్యూ గ్రామాలు, వాటి మండలాలు, జిల్లాలపై వ్యాసాలు రాయడం ఒక చరిత్ర. ఈ సమాచారం ఒక్క తెలుగు వికీలో తప్ప ఎక్కడా లభించదు. ఈ మొత్తం సమాచారాన్ని ముద్రిస్తే 60 వేల పేజీల గ్రంథం అవుతుంది. దీనిని ఎవరైనా ఉచితంగా వినియోగించుకోవచ్చు.

ముఖ్యంగా ఇవి..

- ▲ ఆంగ్ల వికీలో ఇప్పటి వరకు 66.10లక్షల వ్యాసాలు నాలుగు బిలియన్లకుపైగా పదాలతో ఉన్నాయి. నిత్యం ఎన్నో అప్‌డేట్‌లు వస్తున్నాయి
- ▲ కానీ, తెలుగు వికీలో సమాచారం ఆశించినంత స్థాయిలో లేదు. తెలుగులో 80,778 వ్యాసాలు మాత్రమే ఉన్నాయి.
- ▲ వాస్తవానికి వందల సంఖ్యలో ఔత్సాహికులు స్వచ్ఛందంగా తెలుగు వికీపీడియాకు వ్యాసాలు రాస్తుండగా, ఇందులో నిత్యం పని చేసే వారు 50 మంది లోపే.
- ▲ తెలుగు వికీపీడియన్లలో రిటైర్డ్ ఉద్యోగులు, ఔత్సాహిక తెలుగు ప్రేమికులు, గృహిణులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, విద్యార్థులు ఇలా అనేక వర్గాలు పని చేస్తూ తెలుగు పరిరక్షణకు కృషి చేస్తున్నారు.
- ▲ 2014లో విజయవాడలో జరిగిన తెలుగు వికీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 80 మంది వికీపీడియన్లు హాజరయ్యారు. ఇందులో 20 మంది ఇతర భాషల వారు ఉన్నారు. 2015లో తిరుపతిలో జరిగిన 11వ వార్షికోత్సవంలో 80 మంది వరకు పాల్గొన్నారు.

అడ్మిన్ల పర్యవేక్షణలో..

తెలుగు వికీపీడియాలో ఖచ్చితమైన సమాచారానికి మాత్రమే చోటు లభిస్తుంది. ఔత్సాహికుల్లో అనుభవజ్ఞులు అడ్మిన్లుగా వ్యవహరిస్తూ నిత్యం వ్యాసాలను పరిశీలిస్తుంటారు. పొరపాట్లు ఉంటే వాటిని సరి చేస్తూ పాఠకులకు చేరవేస్తున్నారు. ఇక్కడ ఓటింగ్ ద్వారా అడ్మిన్లను ఎంపిక చేయడం, అవసరమైతే తొలగించడం కూడా చేస్తారు. తెలుగు వికీలో 14 మంది అడ్మిన్లుగా పని చేస్తున్నారు. ప్రపంచంతో పాటు భారతదేశ రాష్ట్రాలు, జిల్లాల సమాచారం తెలుగులో అందుబాటులోకి తెచ్చారు. ఇటీవల అనువాద వ్యాసాలను కూడా పెంచుతున్నారు.

మరింత బలోపేతానికి కృషి

నేను ప్రైవేటుగా ఉద్యోగం చేస్తూ తెలుగు వికీపీడియాకు పని చేస్తున్నాను. ప్రభుత్వాలు విడుదల చేసిన డేటాపై ఆధారపడి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వాడి జిల్లాలు, మండలాల సరిహద్దులు, మ్యాపులను స్వయంగా తయారు చేశాం. ఈ పేజీల్లో రాసిన ప్రతి అంకె, ప్రతి సమాచారమూ ఖచ్చితత్వంతో ఉండేలా చూస్తాం. ఆధారాన్ని ప్రతి పేజీలోనూ మూలాలుగా చూపిస్తాం. అంతేకాదు.. ఏ పేజీలోనైనా ఏదైనా సమాచారం తప్పుగా ఉందనో, అసలు లేదనో మీరు గమనిస్తే, మీరే స్వయంగా మార్పులు చెయ్యవచ్చు. తెలుగు వికీపీడియాలో ఉన్న సమాచారానికి కాపీరైట్ ఉండదు. తెలుగు వికీపీడియా బలోపేతానికి వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాం.

– పవన్ సంతోష్, తెలుగు వికీపీడియన్, విజయవాడ

మీరూ వికీపీడియన్ కావొచ్చు

వెబ్‌సైట్‌లో ఖాతాను సృష్టించుకోవడం లేదా గెస్ట్‌గా అయినా ఎవరైనా వికీపీడియన్‌గా మారవచ్చు. ఎటువంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. పెన్‌నేమ్‌తో కూడా వ్యాసాలు అందించవచ్చు. కొత్తగా వచ్చిన వారికి ఒక గురువును కూడా జత చేస్తారు. వారి సూచనలతో నెమ్మదిగా అక్షర దోషాలను గుర్తించడం, వ్యాసాలు రాయడం అలవాటు చేస్తారు. ప్రతి వికీపీడియా వ్యాసానికి ప్రత్యేక శైలి ఉంటుంది. దానిని అనుసరించే వ్యాసాలు రాయాలి. మారుమూల గ్రామాల్లోని విశేషాలు, సంస్కృతితో పాటు ఎవరైనా సామాజిక కోణంలో స్వయంగా తీసిన ఫొటోలు కూడా పొందుపరచవచ్చు.

5 కొత్త మెడికల్ కాలేజీల్లో వచ్చే ఏడాది అడ్మిషన్లు!

2024 - 25లో మరో ఐదు వైద్య కళాశాలల్లో మొదలు

- రూ.8,480 కోట్ల వ్యయంతో 17 కొత్త వైద్య కళాశాలలు
- వరుసగా మూడేళ్లలో అదనంగా 2,550 మెడికల్ సీట్లు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వైద్య విద్యకు మహర్దశ పట్టనుంది. వరుసగా మూడేళ్లలో 750, 750, 1,050 చొప్పున ఎంబీబీఎస్ సీట్లు అదనంగా అందుబాటులోకి రానున్నాయి. వైద్య విద్యా రంగంలో విద్యార్థులకు విస్తృత అవకాశాలు కలగనున్నాయి. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ ఏకంగా 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందుకోసం రూ.8,480 కోట్లు వ్యయం చేస్తోంది. 2023–24 విద్యా సంవత్సరంలో ఐదు కొత్త వైద్య కళాశాలల్లో అడ్మిషన్‌లు ప్రారంభం కానున్నాయి. 2024–25లో మరో ఐదు కళాశాలల్లో అకడమిక్ కార్యకలాపాలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

యుద్ధ ప్రాతిపదికన..

రానున్న విద్యా సంవత్సరం నుంచి నంద్యాల, మచిలీపట్నం, విజయనగరం, ఏలూరు, రాజమండ్రిల్లో కొత్త వైద్య కళాశాలల అకడమిక్ కార్యకలాపాలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యుద్ధప్రాతిపదికన ఆయా ప్రాంతాల్లోని జిల్లా ఆస్పత్రులను బోధనాస్పత్రులుగా తీర్చిదిద్దుతున్నారు. మచిలీపట్నం మినహా మిగిలిన నాలుగు చోట్ల ప్రీ–ఇంజనీర్డ్ బిల్డింగ్ (పీఈబీ) నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. వీటిల్లో అకడమిక్ కార్యకలాపాలు ప్రారంభించడం ద్వారా వచ్చే ఏడాది రాష్ట్రంలో 750 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా సమకూరనున్నాయి.



అదనపు భవనాలు, పడకలు

2024–25లో అకడమిక్ కార్యకలాపాలు మొదలయ్యే వాటిల్లో పాడేరు, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని మెడికల్ కాలేజీలున్నాయి. పాడేరులో ఇప్పటికే 150 పడకల ప్రభుత్వాస్పత్రి ఉండగా మిగిలిన నాలుగు చోట్ల వంద పడకల సామర్థ్యం కలిగిన ప్రభుత్వాస్పత్రులున్నాయి. ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం కొత్త వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలంటే 330 పడకల సామర్థ్యం కలిగిన బోధనాస్పత్రి అందుబాటులో ఉండాలి. ఈ క్రమంలో ఆయా ఆస్పత్రులను బోధనాస్పత్రులుగా తీర్చిదిద్ది అదనపు భవనాల నిర్మాణం, పడకల పెంపు చేపట్టనున్నారు. మిగిలిన ఏడు వైద్య కళాశాలలు 2025–26లో అకడమిక్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేయనున్నారు.

చేరువలో స్పెషాలిటీ వైద్యం

కొత్త వైద్య కళాశాలల్లో అకడమిక్ కార్యకలాపాలపై లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశాం. వచ్చే విద్యా సంవత్సరంలో 5 వైద్య కళాశాలల్లో అకడమిక్ కార్యకలాపాలు మొదలవుతాయి. అనంతరం మరో ఐదు కళాశాలల్లో ప్రారంభించేలా కృషి చేస్తున్నాం. పెద్ద ఎత్తున వైద్య కళాశాలల ఏర్పాటు ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్యతోపాటు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను మరింత చేరువ చేయడం సీఎం వైఎస్ జగన్ లక్ష్యం.

– ఎం.టి.కృష్ణబాబు, వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి

మరింత వేగంగా రక్షణ

- అందుబాటులోకి ఆటోమేటెడ్ జియో అలర్ట్ వ్యవస్థ
- దీనిద్వారా ఘటనాస్థలికి దగ్గరలోని అన్ని స్టేషన్లకు సమాచారం
- అవసరమైనంత సిబ్బంది వేగంగా చేరుకునేలా చర్యలు
- ఇప్పటికే డయల్ 112తో అనుసంధానం
- త్వరలో డయల్ 100, దిశ యాప్‌లోనూ ఏర్పాటు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రజా భద్రతా వ్యవస్థను పోలీసు విభాగం మరింతగా బలోపేతం చేస్తోంది. ఏదైనా ఘటన జరిగితే ఆ పరిధిలోని పోలీస్ స్టేషన్‌తో పాటు సమీపంలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తక్షణమే స్పందించే విధంగా ఆటోమేటెడ్ జియో అలర్ట్(ఏజీఏ) వ్యవస్థను ప్రవేశపెట్టింది. దీనిని డయల్ 100, డయల్ 112, దిశ వ్యవస్థలను అనుసంధానించనుంది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా డయల్ 112కు ఏజీఏను అనుసంధానించారు. డయల్ 100, దిశ వ్యవస్థలకు కూడా త్వరలోనే ఈ ఫీచర్‌ను అనుసంధానించనున్నారు.

మరిన్ని పోలీస్‌స్టేషన్లు అప్రమత్తం..

ఇప్పటివరకు రాష్ట్రంలో డయల్ 100, డయల్ 112, దిశ యాప్‌లను పోలీసు శాఖ అందుబాటులో ఉంచింది. ఎవరైనా వీటి ద్వారా సంప్రదిస్తే వెంటనే రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ వ్యవస్థకు సమాచారం అందుతోంది. అక్కడి సిబ్బంది.. ఘటన జరిగిన ప్రదేశం ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుందో.. ఆ స్టేషన్ పోలీసులను అప్రమత్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు ఘటనాస్థలికి వెళ్లి భద్రత కల్పిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఘటన జరిగిన ప్రదేశం సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు దూరంలో ఉంటోంది. మరోవైపు ఆ పరిధిలోకి రాకపోయినప్పటికీ మరో పోలీస్‌స్టేషన్ ఘటనాస్థలికి సమీపంలోనే ఉంటోంది. ఇలాంటి సందర్భాల్లో సంబంధిత పోలీస్‌స్టేషన్ సిబ్బంది కంటే కూడా.. ఘటనా స్థలికి సమీపంలోని పోలీస్‌స్టేషన్ సిబ్బందే త్వరగా చేరుకునే అవకాశముంది. అందుకే ఏదైనా ఘటన జరిగితే సంబంధిత పోలీస్‌స్టేషన్‌తో పాటు సమీపంలోని పోలీస్‌స్టేషన్ల అధికారులను కూడా రంగంలోకి దించాలని పోలీసు శాఖ నిర్ణయించింది. దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వంటి నేరాలకు పాల్పడి పరారయ్యేవారిని వెంటనే పట్టుకునేందుకు.. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

దశలవారీగా విస్తరణ..

ఏజీఏ వ్యవస్థను డయల్ 100, డయల్ 112, దిశ మొబైల్ యాప్‌లలో అందుబాటులోకి తేవాలని పోలీసు విభాగం నిర్ణయించింది. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా డయల్ 112తో ఈ వ్యవస్థను అనుసంధానించారు. సహాయం కోసం డయల్ 112కు ఎవరైనా ఫోన్ చేస్తే.. రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌కు కనెక్ట్ అవుతోంది. వెంటనే కమాండ్ కంట్రోల్.. సంబంధిత పోలీస్‌స్టేషన్‌తో పాటు సమీపంలోని పోలీస్‌స్టేషన్లను కూడా అప్రమత్తం చేస్తారు. దాంతో తీవ్రతను బట్టి రెండు, మూడు పోలీస్‌స్టేషన్ల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంటున్నారు. ఈ వ్యవస్థ పనితీరును పరిశీలించి అవసరమైన మార్పులు చేసిన తర్వాత.. డయల్ 100, దిశ మొబైల్ యాప్‌లలోనూ ఏజీఏను అనుసంధానించాలని పోలీస్ శాఖ నిర్ణయించింది. తద్వారా ప్రజా భద్రత వ్యవస్థను మరింత బలోపేతం చేయగలమని భావిస్తోంది.

బలహీన గిరిజనానికి బలమైన ఊతం

అంతరించే ప్రమాదమున్న గిరిజనుల కోసం ఏపీ సర్కారు ప్రత్యేక చర్యలు

- దేశంలో ఈ జాబితాలో 75 గిరిజన సమూహాలు.. ఏపీలో 9 తెగలు
- ఇప్పటికే నవరత్నాలతో సంక్షేమాన్ని అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- రానున్న మూడేళ్లలో రూ.15 వేల కోట్లు వెచ్చించేందుకు ప్రతిపాదించిన కేంద్రం

సాక్షి, అమరావతి: దేశంలో అంతరించే ప్రమాద జాబితాలో ఉన్న 75 గిరిజన తెగలను ప్రత్యేక బలహీనమైన గిరిజన సమూహాలు (పీవీటీజీ)గా గుర్తించి ఆయా తెగల సంరక్షణతోపాటు వారికి బలమైన ఊతమిచ్చేలా చర్యలు ఊపందుకున్నాయి. రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఇదే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కొత్త కార్యాచరణ ప్రకటించడం మరింత కలిసివచ్చే అంశంగా మారనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో గిరిజన సంక్షేమానికి, అభివృద్ధికి చేపట్టిన చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. ఎస్టీ కాంపొనెంట్ (ఉప ప్రణాళిక) ద్వారా చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో రూ.12,487.48 కోట్లను గిరిజనుల కోసం ఖర్చు చేస్తే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కేవలం మూడున్నరేళ్లలోనే రూ.15,589.38 కోట్లు ఖర్చు చేసింది. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేటాయించిన మొత్తం కంటే ప్రస్తుత ప్రభుత్వం ఈ మూడున్నరేళ్లలో రూ.3,101.90 కోట్లు అదనంగా ఖర్చు చేయడం రికార్డు.

అనేక చర్యలతో..

కాగా, గిరిజన తెగల సంక్షేమానికి సైతం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. నవరత్నాలతోపాటు వారికి అనేక విధాలుగా నేరుగా లబ్ధి చేకూరుస్తోంది. గిరిజనులకు భూమి హక్కు(ఆర్వోఎఫ్‌ఆర్, డీకేటీ పట్టాలు) ఇవ్వడంలో దేశంలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అగ్రస్థానం కావడం గమనార్హం. రాష్ట్రంలో గడచిన 12 ఏళ్లలో 2.34 లక్షల ఎకరాలను పట్టాలుగా (దీనిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ పంచిందే ఎక్కువ) పంపిణీ జరిగింది. కాగా, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా 2.48,887 లక్షల ఎకరాలను పంచి రికార్డు సృష్టించింది. ప్రత్యేక గిరిజన విశ్వవిద్యాలయం, వైద్య కళాశాల, ఇంజనీరింగ్ కాలేజీ, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వంటివి నెలకొల్పి ఎస్టీలకు సాంకేతిక, వైద్య విద్యను అందుబాటులోకి తెచ్చింది. గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ద్వారా అటవీ ఉత్పత్తుల కొనుగోలు, మార్కెటింగ్‌కు ఊతమిస్తోంది. అరకు కాఫీ, నల్లమల నన్నారి వంటి అటవీ ఉత్పత్తులకు బ్రాండ్ ఇమేజ్‌ను కల్పించి గిరిజనులను ప్రోత్సహిస్తున్నారు.



రాష్ట్రపతి ఆదేశాలతో..

అంతరించే ప్రమాదమున్న జాతుల సంరక్షణకు ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదేశాలతో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశంలో అంతరించే ప్రమాద జాబితాలో ఉన్న 75 గిరిజన తెగల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరింత ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా దేశవ్యాప్తంగా 75 పీవీటీజీల స్థితిగతులపై క్షేత్రస్థాయి అధికారులు అధ్యయనం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో 9 పీవీటీజీల జీవన పరిస్థితులపై పరిశీలన జరుగుతోంది. గత నెల 27 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగం సహకారంతో కేంద్ర బృందాలు క్షేత్రస్థాయి అధ్యయనం చేపట్టాయి. పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) పరిధిలోని మూడు ప్రాంతాల్లో కేంద్ర బృందాలు డొంగ్రీయా కోండ్, బోండా పోర్జా, పరంగి పోర్జా తెగల జీవన పరిస్థితిని, వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాయి. వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేలా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఆ బృందాలు కేంద్రానికి నివేదించనున్నాయి.

మూడేళ్ల మిషన్

దేశంలో బలహీన గిరిజన సమూహాల (పీవీటీజీ) సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మూడేళ్లపాటు ప్రత్యేక మిషన్(కార్యాచరణ)ను అమలు చేయనున్నట్టు కేంద్రం ప్రకటించింది. ఇందుకోసం మూడేళ్లలో రూ.15 వేల కోట్లను ఖర్చు చేయనున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బడ్జెట్‌లో ప్రతిపాదించడం గమనార్హం. ఈ పథకంలో దేశంలోని 75 గిరిజన తెగలకు ప్రత్యేక లబ్ధి చేకూర్చనున్నారు. తద్వారా ఏపీలోని గిరిజన తెగలకు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా మరింత మేలు కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి

ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ సంక్షేమ సంఘం

గుంటూరు మెడికల్: ఓ టీవీ ఛానల్ ప్రోగ్రాంలో సినీనటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నర్సులపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని నర్సులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వచ్ఛంద ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అన్‌స్టాపబుల్ అనే కార్యక్రమంలో జనసేన అధినేత, సినీనటుడు పవన్ కళ్యాణ్‌తో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. బాలకృష్ణ గతంలోనూ తనకు వైద్య సేవలు అందించిన ఒక నర్స్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. నర్సులపై చేసిన వ్యాఖ్యలకు బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

బాబు, దత్తపుత్రుడి ఎత్తులను ప్రజలు చిత్తు చేస్తారు

- జగనన్న విదేశీ విద్యా దీవెన చరిత్రాత్మకం
- కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు



సాక్షి, అమరావతి: చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు కలిసి అధికారం కోసం మళ్లీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, వారి ఎత్తులను ప్రజలు చిత్తు చేస్తారని రాష్ట్ర కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ అడపా శేషగిరి అన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం చరిత్రాత్మకమని చెప్పారు. శనివారం ఆయన తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ పథకం కింద అడ్మిషన్ పొందిన 213 మందిలో 45 మంది కాపు విద్యార్థులు ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఈ పథకానికి సంబంధించి గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై విచారణ జరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం రాజకీయ వారసత్వం కోసమే లోకేశ్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. చంద్రబాబు రోడ్డుపై సమావేశం పెట్టి జనాన్ని చంపేశాడని, లోకేశ్ పాదయాత్ర ప్రారంభం రోజునే అపశ్రుతి చోటు చేసుకుందని చెప్పారు. పవన్ వారాహి రాష్ట్రంలో అతిపెద్ద వింత అని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సీఎం వైఎస్ జగన్‌కు రాష్ట్ర ప్రజల అండదండలు, దేవుడి ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు.


అశ్వాలేవీ..? లొట్టిపిట్టలెక్కడ



దేశంలో తగ్గుతున్న గుర్రాలు, ఒంటెలు

గార్దభాలు, సూకరాలు సైతం గుర్రాల బాటలోనే

దేశంలో మొత్తంగా పశు సంపద కొంతమేర పెరిగినా.. ఒంటెలు, గుర్రాల వంటి జంతువుల సంఖ్యలో 9 శాతం క్షీణత నమోదైంది. 2.90 లక్షల గుర్రాలు తగ్గిపోగా.. 1.50 లక్షల ఒంటెలు కనుమరుగయ్యాయి. గాడిదలు, పందుల సంఖ్య సైతం గణనీయంగా తగ్గిపోయింది. అయితే సంకర జాతి పశువుల సంఖ్య 26.9 శాతం పెరిగింది. దేశవ్యాప్తంగా 6.60 లక్షల గ్రామాలు.. 89 వేల పట్టణాల్లోని 27 కోట్లకు పైగా గృహాలు, ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన 20వ పశుగణన నివేదిక ఈ విషయాల్ని తేటతెల్లం చేసింది.



పశుగణన ఏం తేల్చిందంటే..

- 2012 – 2019 మధ్య మొత్తం పశువుల జనాభాలో 4.6 శాతం పెరుగుదల నమోదైంది.
- దేశంలో ఒంటెలు 84 శాతం రాజస్థాన్‌లో ఉండగా.. 11 శాతం గుజరాత్‌లో ఉన్నాయి.
- 2012 నుంచి 2019 సంవత్సరం నాటికి దేశంలో ఒంటెల జనాభా 4 లక్షల నుంచి 2.5 లక్షలకు తగ్గింది.
- ఇక 2012 నుంచి 2019 మధ్య గుర్రాల సంఖ్య 6.3 లక్షల నుంచి 3.4 లక్షలకు తగ్గింది.
- ఇతర దేశాలకు చెందిన, సంకర జాతి పశువుల జనాభా 2012తో పోలిస్తే 2019లో 26.9 శాతం పెరిగింది.
- 2012తో పోలిస్తే దేశీయ (దేశవాళీ) పశువులలో 6 శాతం క్షీణత ఉంది.
- గత గణనతో పోలిస్తే.. 2019లో దేశంలో మొత్తం పౌల్ట్రీ 851.81 మిలియన్లకు చేరటం ద్వారా 16.8 శాతం వృద్ధి నమోదు చేసింది.
- 2012తో పోలిస్తే 2019 నాటికి దేశంలో పెరటి కోళ్ల పెంపకం 48.8 శాతం పెరిగి.. 317.07 మిలియన్లకు చేరింది.

తగ్గుదలకు కారణాలివీ..

- ఒంటెలు, గుర్రాల సంఖ్య తగ్గిపోవడానికి వ్యవసాయ రంగంలో వాటి వినియోగం తగ్గటమే కారణమని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ పేర్కొంది.
- గతంలో రవాణాకు ఒంటెలను వినియోగించే వారు. ఇది క్రమంగా తగ్గుతోంది.
- రాజస్థాన్‌లో మేత భూములు తగ్గడంతో వాటి పెంపకం కష్టంగా మారింది.
- ఇక విదేశాల నుంచి దిగుమతి చేసుకునే గుర్రాల పోషణకు పెట్టుబడి ఎక్కువగా అవుతోంది. దీంతో వీటి పెంపకం ఆర్థికంగా సాధ్యం కావడం లేదు.
- దేశీయ గుర్రపు జాతులను ఎక్కువగా పోలీస్ సేవలు లేదా వినోదాల కోసమే ఉపయోగిస్తున్నారు. – గుర్రాల పెంపకానికి పేరొందిన గుజరాత్‌లో తప్ప ఇతర రాష్ట్రాల్లో వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.
- అయితే ఒంటె జాతిని రక్షించడానికి రాజస్థాన్ ప్రభుత్వం ఒంటెను రాష్ట్ర జంతువుగా ప్రకటించి పలు రక్షణ చర్యలు చేపట్టింది. అలాగే గుజరాత్ ప్రభుత్వం వాటి రక్షణకు చర్యలు తీసుకుంది. కచ్ ప్రాంతంలో ఒంటె పాల సేకరణ, ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసింది.

దేశంలో పశు జనాభా ఇలా.. (మిలియన్లలో)

కేటగిరీ	2012	2019	వృద్ధి శాతం
పశువులు	190.90	192.49	0.83
గేదెలు	108.70	109.85	1.06
గొర్రెలు	65.07	74.26	14.13
మేకలు	135.17	148.88	10.14
పందులు	10.29	9.06	-12.03
అడవి దున్నలు	0.30	0.38	26.66
జడల బర్రె	0.08	0.06	-25.00
గుర్రాలు	0.63	0.34	-45.58
కంచర గాడిదలు	0.23	0.08	-57.09
గాడిదలు	0.32	0.12	-61.23
ఒంటెలు	0.40	0.25	-37.05
మొత్తం	512.06	535.78	4.63

ఏపీలో 15.79 శాతం వృద్ధి

రాష్ట్రంలో పశు సంపదలో 15.79 శాతం వృద్ధి నమోదైంది. 2012 పశుగణనలో 2.94 కోట్ల పశు సంపద ఉండగా.. 2019 నాటికి 3.40 కోట్లకు పెరిగింది. పౌల్ట్రీ రంగంలోనూ భారీగా వృద్ధి నమోదైంది. 2012 గణన ప్రకారం రాష్ట్రంలో 80.6 మిలియన్ పౌల్ట్రీ జనాభా ఉంటే.. 2019 గణన నాటికి 107.9 మిలియన్లకు చేరింది. అంటే 33.85 శాతం వృద్ధి నమోదైంది. గొర్రెల జనాభాలోనూ 30 శాతం వృద్ధిరేటు నమోదైంది. 2012 గణన ప్రకారం రాష్ట్రంలో 13.6 మిలియన్ల గొర్రెలు ఉండగా.. 2019 నాటికి 17.60 మిలియన్లకు పెరిగాయి. అయితే గేదెల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది. 2012లో 6.50 మిలియన్ల గేదెలుంటే.. 2019 నాటికి 6.20 మిలియన్లకు తగ్గాయి.

– సాక్షి, అమరావతి